హైదరాబాదు ఎడిషన్ HYDERABAD EDITION

304315

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం * హైదరాబాదు సోమవారం 29-12-1975

THE ANDHRA PATRIKA Regd.H/HD-231

సంపుటం: 62 సంచిక: 264 పుటలు: 6 వెల: 25 పైసలు

భూగర్భ జల పరిశోధకులు

పాతాళగంగ కల ప్రదేశములను కనిపెట్టి, నాటి రోతు, వ్యవసాయమునకు సరిపడు జలాధారము చెప్పగలరు. క్రొత్త బావులు, గొట్టపు బావులు త్రవ్వుటకు ముందర వీరిని సంప్రదించండి. ఆంధ్ర, మహారాష్ట్ర, తమిళనాడులలో వందల కొలది బావులకు, గొట్టపు బావులకు విజయవంతముగా జలాధారమును కనిపెట్టి వ్యవసాయాభివృద్ధి కి తోడ్పడినారు.

ఎస్. పి. ప్రేమచంద్రరావు, బి. ఎస్‌సి., వాటర్ డివైనర్, 3—6—476, లిబర్టీ రోడ్ (ఇండియన్ బ్యాంక్ ఎదుట), హిమయత్‌నగర్, హైదరాబాదు—29. ఫోన్ నెం.61322

జ్యోతి సచిత్ర మాసపత్రిక

నెల్లనెలా మీ కంటిముందే పూర్ణ సచంకు ఇష్టపడు ప్రత్యేక ముఖచిత్రాలంకారం!

త్వరలో, శ్రీమతి ఆలపాటి (కోడూరి) కౌసల్యాదేవి నవల, "సత్యం, శివం, సుందరం" సీరియల్‌గా ప్రారంభం!

జనవరి సంచిక వెలువడింది.

గని ప్రమాదంపై విచారణకు ఉన్నత అధికార సంఘం

కలకత్తా, డిశంబరు 29: ధన్‌బాద్ సమీపంలోని "చాన్‌నల్లా" బొగ్గుగనిలో నైన ప్రమాద వశాత్తు జలగండం పాలైన 372 మంది అధికారులు, కార్మికులు—ఏదైనా దైవికంగా అద్భుతం జరిగితేతప్ప—బ్రతికి బయట పడే అవకాశాలను గురించి చెప్పటం కష్టమని కేంద్ర గనుల శాఖ సహాయ మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ అన్నారు.

కేంద్ర కార్మిక మంత్రి శ్రీ రఘునాథ రెడ్డి, శ్రీ యాదవ్, ప్రమాదం సంభవించిన గనిని చూచారు.

శ్రీ యాదవ్ ఢిల్లీకి తిరిగి వెడుతూ నిన్న సాయంత్రం డమ్‌డమ్ విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ, జలగండానికి లోనైన కార్మికుల, అధికారుల ప్రాణాలు రక్షించమని దైవాన్ని ప్రార్థించ వలసిందేనన్నారు.

దేశంలో యింతటి ఘోరమైన గని ప్రమాదం లుదివర కెన్నడూ జరుగ లేదని, యీ ప్రమాదాన్ని గురించి విచారణ జరిపేందుకు ఒక ఉన్నతాధికార సంఘమును ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వము నిర్ణయించిందని, యిందుకు సంబంధించిన ప్రకటన త్వరలోనే చేయబడుతుందని ఆయన చెప్పారు.

"చాన్‌నల్లా" గని పూర్తిగా నీటితో నిండి వుందని, యిప్పుడు850 అడుగుల లోతున నీళ్లు వున్నాయని ఆ నీటిని బయటకు తోడివేసి లోపల చిక్కుకొని వున్న 372 మందిని రక్షించేందుకు రాత్రింబగళ్లు కృషి జరుగుతోందని శ్రీ యాదవ్ అన్నారు.

జలగండం పాలైన వారిలో ముగ్గురు అసిస్టెంట్ మేనేజర్లు, 17 మంది సూపర్‌వైజర్లు వున్నారు. "చాన్ నల్లా" ప్రక్కన వదిలేసిన ఒక పాతగని వుంది. రెండు గనుల మధ్య దూరం 80 అడుగులు. ఈ రెండింటి మధ్యన రంధ్రముపడి పాతగనిలోని కోట్లు గాలముల నీళ్లు రయ్‌ను చాన్‌నల్లా గనిలోకి వచ్చేసినట్లు కనిపిస్తుంది. నిముషానికి వెయ్యి గాలములు తోడివేసే పంపులు ఐదు పెట్టి గనిలోనుండి నీటిని బయటకి తోడి వేస్తున్నారు. మరో ఐదు పంపులు పెడుతున్నారు. నిముషానికి 2500 గాలముల నీటిని తోడే పంపులను విదేశాల నుండి వెంటనే తెప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. పరిస్థితి నంతా ప్రధానికి తెలియ జేశాను. ప్రమాదంలో చిక్కుకున్నవారిని రక్షించేందుకు వారి కుటుంబాలకు సహాయం చేసేందుకు సత్వరంగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆమె చెప్పారు. ధన్‌బాద్‌లో వున్న శ్రీ రఘునాథ రెడ్డి యిందుకు సంబంధించిన వివరాలను రూపొందిస్తున్నారు. బాధితుల కుటుంబాలవారు చాలా ధైర్యంగా ప్రశాంతంగా వున్నారని శ్రీ యాదవ్ చెప్పారు.

ఆయన యింకా యిలా అన్నారు: ప్రమాదం జరుగడానికి 10 నిముషాల ముందే కాలరీ మేనేజరు శ్రీ భట్టాచార్య గనిలోకి వెళ్లి చూచారు. అంతా సవ్యంగానే వుండినది. పాతగనిలో ఒక గని 20 అడుగుల లోతుకు కూలిపోయింది.

గనిలోనుండి నీళ్లు తోడి వేయడం నిన్న ఉదయం ప్రారంభించారు. సాయంత్రం వరకు ఒక్క కార్మికుడు కూడా గనిలో కనుపించ లేదు.

గనిలో చిక్కుబడి పోయిన ప్రతివారి కుటుంబానికి ఎక్స్ గ్రేషియాగా వెయ్యి చొప్పున యిస్తున్నారు. బాధిత కుటుంబాల

(మిగతా 8 వ కాలములో)

మౌనవ్రత విరమణ తరువాత పౌనార్ ఆశ్రమ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఆచార్య వినోబా భావే.

రాష్ట్ర గవర్నరుగా శ్రీ సుఖాదియా

న్యూఢిల్లీ, డిసెంబరు 28: శ్రీ మోహన్ లాల్ సుఖాదియాను ఆంధ్రప్రదేశ్ గవర్నరుగాను, మాజీ కేంద్రమంత్రి శ్రీ ఉమా శంకర్ దీక్షిత్‌ను కర్ణాటక గవర్నరుగాను నియమించారు. రాష్ట్రపతి భవనంనుంచి వెలువడిన ఒక ప్రకటన ఈ విషయం తెలియచేసింది. శ్రీ సుఖాదియా ఇప్పుడు కర్ణాటక గవర్నరుగా ఉన్నారు.

వీరు తమ కొత్త పదవులను స్వీకరించినాటినుంచి ఈ నియామకాలు అమలులోకి వస్తాయి.

నవంబరు 30 న కేంద్ర మంత్రివర్గంలో జరిగిన మార్పులు, చేర్పులు సందర్భంగా అప్పటికి వౌకా రవాణామంత్రిగా వున్న శ్రీ దీక్షిత్ రాజీనామా చేశారు. ఆ స్థానం అప్పుడు కొత్తగా మంత్రివర్గంలో చేరిన శ్రీ గురుదయాల్ సింగ్ ధిల్లాన్‌కు ఇచ్చారు.

వచ్చే యేడాది ప్రారంభంలో తమ రాజ్యసభ సభ్యత్వకాలం ముగిసినప్పుడు తాము మళ్లీ ఎన్నికకు నిలబడదానని నిశ్చయించుకున్నట్లు శ్రీ దీక్షిత్ తమ రాజీనామా పత్రంలో వివరించి ఉన్నారు.

ప్రజలను మోసగించే నిర్మాత అరెస్టు

విజయవాడ, డిశంబరు 28: సినిమా నిర్మాతనని చెప్పుకుని పలువురిని మోసగించిన జి. గురునాథరావు అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు.

గురునాథరావు, పి. కె. ఎం. ప్రసాద్ అనే పేర్లతో ఈ వ్యక్తి పంబోల్లు, తణుకు, రాజమండ్రి, చోడవరం, వినుకొండ, విశాఖపట్నంలలో తిరిగి సినిమా నిర్మిస్తున్నట్లు చెప్పుకునేవాడు. ప్రజలకు ఈ విధంగా నమ్మకం కలిగించి కొన్నివేల రూపాయల మేరకు మోసగించినట్లు విజయవాడ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ వి. రామచంద్రుడు చెప్పారు. అతనినుంచి రు. 3,300 నగదు, రు. 20 వేలు విలువచేసే ఏడు చేప్ రికార్డర్లు, ఒక ఎలక్ట్రిక్ జరన్, 11 రిస్టు వాచీలు, ఒక బంగారు వుంగరం లభించాయి.

"ఆడదాని వయస్సూ మగాడి సంపాదనా అడగొద్దన్నారు గానీ యిప్పుడు మీరు మీ ఆదాయం స్వచ్ఛందంగా వారికి చెప్పకపోతే: పెద్ద చిక్కే వస్తుంది సుమండి!"

దేశానికి ప్రమాదాలు పూర్తిగా తొలిగేంతవరకు అత్యవసర పరిస్థితి కొనసాగింపు: రాజ్యాంగానికి తగు సవరణలు

రాజకీయ, ఆర్థిక, అంతర్జాతీయ పరిస్థితిపై మూడు ముసాయిదా తీర్మానాలకు కాంగ్రెస్ కార్యవర్గం ఆమోదం

కామాగతయూరునగర్, డిసెంబరు 28: జాతి నెదుర్కొంటున్న అపాయాలనుపూర్తిగా అదుపుచేసి, రాజ్యాంగాన్ని కుణ్ణంగా పరిశీలించి నేటి అవసరాలకు తగినట్లు చేయదగు సవరణలు జరిగేవరకూ అత్యవసర పరిస్థితి కొనసాగించేందుకు కాంగ్రెస్‌పార్టీ తన సుముఖత వెల్లడించింది.

అభివృద్ధిపథంలో ప్రభుత్వరంగ ప్రాధాన్యాన్ని ఉద్ఘాటిస్తూ, "సాంఘిక బాధ్యతలు గుర్తెరిగిన ప్రయివేటురంగం" యొక్క "ప్రయోజనాత్మకపాత్రను" పార్టీ గుర్తించింది.వంశపారంపర్యంగా వచ్చే యాజమాన్యాన్యాన్నే, వీటియాజమాన్యాలను వృత్తిరీత్యా నైపుణ్యంతో కూడినవిగా తీర్చిదిద్దాలని భావించింది.

పార్టీయొక్క ఈ లక్ష్యాలు రేపు పార్టీ 75 వ మహాసభల విషయ నిర్ణయసంఘం ముందుంచేందుకు రూపొందించిన రాజకీయ, ఆర్థిక తీర్మానాల ముసాయిదాలలో పొందుపరచడం జరిగింది.

1300 మాటలలో రూపొందించిన అంతర్జాతీయ వ్యవహారాల తీర్మానంలో మన బిబంధ విధానం, విముక్తి పోరాటాలను బలపరచడం, సిమ్లా ఒప్పందం ప్రాతిపదికన పాకిస్తాన్‌తో మన సంబంధాలను మెరుగుపరచుకోడం అన్న ప్రభుత్వ విధానాన్ని గట్టిగా బలపరచడం జరిగింది.

బాంగ్లాదేశ్ స్వాతంత్ర్య సార్వబవుమాధికారాలలో భారతదేశం అసక్తిని ప్రకటిస్తూ, ఉపఖండంలో అస్థిర పరిస్థితిని, వైషమ్యాలను రెచ్చగొడుతున్న "విదేశీ శక్తులను" ఈ తీర్మానం నిందించింది.

రాజకీయ తీర్మానంలో ఇలా పేర్కొనడం జరిగింది: "తక్షణం దేశాన్ని ఎదుర్కొంటున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రకటించిన అత్యవసర పరిస్థితిని, ఆ అపాయాలు ఇంకా పూర్తిగా తొలగనంతకాలం, అంతరంగికంగా జరగాల్సిన పనులు పూర్తి కానంతవరకు కొనసాగించాల్సే ఉంటుంది.

దేశంలో అస్థిరతను తెచ్చిపెట్టేందుకు ఇంటా బయటా కూడా పని చేస్తున్న శక్తులు ఇంకా బలంగా కృషి చేస్తున్నాయని ఈ తీర్మానం గుర్తించింది.

ఇరుగు పొరుగు దేశాలలోను, ఇతరత్రాను జరుగుతున్న సంఘటనలు రాబోయే ప్రమాదాలను సూచిస్తూనే ఉన్నాయని, మన దేశ భద్రతా స్థిరత్వాలకు ప్రమాదం తెచ్చిపెట్టగల అవకాశం లేకపోలేదని ఈ తీర్మానం హెచ్చరించింది.

కాంగ్రెస్ కార్యవర్గం ఆమోదించిన ఆర్థిక తీర్మానం ముసాయిదా "అభివృద్ధి సాధనలో సంఘ బాధ్యతలను గుర్తెరిగిన ప్రయోజనాత్మక పాత్రను గుర్తించడమైంది.

కాంగ్రెస్ కార్యవర్గం ఆమోదించిన ఆర్థిక తీర్మానం ముసాయిదా "అభివృద్ధి సాధనలో సంఘ బాధ్యతలను గుర్తెరిగిన ప్రయోజనాత్మక పాత్రను గుర్తించడమైంది.

దీనిని గుర్తిస్తూనే దేశ ఆర్థికలకు ప్రధానమైన ఉత్పత్తులన్నీ ప్రభుత్వరంగంలోనే జరగాలని ఈ తీర్మానంలో ఉద్ఘాటించబడింది.

స్వాతంత్ర్యోద్యమకాలంనాటి "స్వదేశీ" అభిమానాన్ని పునరుద్దరించాల్సిన అవసరాన్ని, ఆర్థికాభివృద్ధికి చేయాల్సిన త్యాగాలు, అందువల్ల కలిగే ఫలితాలు వ్యాయంగా పంపిణీ కావలసిన అవసరాన్ని నొక్కి వక్కాణించింది.

అత్యవసర పరిస్థితి ప్రకటనకు దారి తీసిన పరిస్థితులను, ఆ తరువాత ఆర్థిక పరిస్థితిలో కానవచ్చిన అభివృద్ధిని ప్రజలకు వివరించి, ప్రజలదారిద్ర్యాన్ని తొలగదెట్టి, భారత జాతిని పటిష్టంగా అభ్యుదయపథంగా తీర్చిదిద్దడానికి క్రమశిక్షణలో కష్టించి కృషి సాగించాల్సిన అవసరాన్ని వక్కాణించింది. అందుకు వంశపారంపర్యంగా వచ్చే యాజమాన్యాన్యాన్నే వృత్తిరీత్యా సమర్థమైన యాజమాన్యాల ఏర్పాటుచేసే విధానం అనుసరించాల్సిన ఆవశ్యకతను నిరూపించింది.

కార్యవర్గం ఆమోదించిన అంతర్జాతీయ వ్యవహారాలకు సంబంధించిన తీర్మానంలో బాంగ్లాదేశ్‌లో ఇటీవల సంభవించిన సంఘటనలపై తన విచారాన్ని వెల్లడించడం జరిగింది. ఆ దేశం స్వాతంత్ర్య, సార్వబవుమాధికారాలను, ప్రాదేశిక సమగ్రతను, ఆ దేశ ప్రజల సంక్షేమంలోను భారత్‌కుగల అసక్తిని ప్రాధాన్యాన్ని ఈ తీర్మానం గుర్తించింది.

ఆ దేశంలో సంభవించిన ఇటీవలి "విచారకర సంఘటనలు ఆ దేశంయొక్క అంతరంగిక విషయంక్రింద భారత్ పరిగణించింది. అయితే, పొరుగు దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను, తిరుగుబాట్లను ఏ దేశం పట్టించుకోకుండా ఉండజాలదని ఈ తీర్మానంలో తెలియచేయడమైంది. "ఏదేశీ శక్తులు" ఈ ప్రాంతంలో అస్థిరత్వాన్ని, వైషమ్యాలను ప్రోత్సహిస్తున్నాయని పేర్కొన్నది.

కడప, డిశంబరు 28: స్థానిక సినిమా హాలు ఒకదానిలో రెండు సీట్ల క్రింద కోడిగుడ్డు ఆకారం లోగల రెండు వస్తువులు 25వ తేదీరాత్రి పట్టు బడ్డాయి.

వ్యాన్ ప్రమాదం

బంకూరా, డిశంబరు 29: ఇక్కడకు 60 కిలోమీటర్ల దూరంలో నిన్నఉదయం సంభవించిన ఒక వ్యాను ప్రమాదంలో 12 మంది సజీవంగా కాలిపోయారు. మరో ఆరుగురు గాయపడ్డారు.

అనధికార తీర్మానాలు

కామాగతయూరునగర్, డిశంబరు 28: కార్యవర్గం ఇవాళ రాత్రి చేసిన నిర్ణయాన్ని సారం బాంబేలో మొదటి పదిస్థానాల నాక్రమించిన అనధికార తీర్మానాలను సర్వసభ్య సమావేశం ముందు ఉంచడం జరుగుతుంది.

ఏ. ఐ. సి. సి. కి సబార్డినేట్ సంఘాలకి ఎన్నికలు వాయిదా వేయవలసివుంది. సంస్థాగత ఎన్నికల వాయిదా నిర్ణయాన్ని కూడా ఆమోదించవలసి వుంది.

విదేశీ ప్రతినిధులు

కె. ఎం. నగర్, డిశంబరు 29: భారత జాతీయ కాంగ్రెస్ 75వ సర్వసభ్య సమావేశానికి ఇరాక్, సిరియా, టాంజానియాల నుండి ప్రతినిధులు సౌభ్రాతృత్వ పూర్వకంగా హాజరవుతున్నారు. ఈ దేశాలకు ఆహ్వానాలు పంపబడినవి.

ఈ విదేశ ప్రతినిధులు సర్వసభ్య సమావేశంలో ప్రసంగించ వచ్చు.

1974 జూలైలో ఏ. ఐ. సి. సి. సవరించిన మేరకు పార్టీ నియమావళిని సర్వసభ్య సమావేశము ఆమోదించవలసివుంది:

ప్రధాని శ్రీమతి గాంధి రాక

చండీగడ్, డిసెంబరు 28: భారత జాతీయ కాంగ్రెస్ 75వ మహా సభలలో పాల్గొనేందుకు గాను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి భారత వైమానిక దళం వారి విమానంలో ఇవాళ సాయంత్రం ఇక్కడికి వచ్చారు.

తేత పనుపు రంగుచీర, శాలువ ధరించి, విమానం దిగిన ప్రధానికి ప్రజలు పెద్ద సంఖ్యలో బహ్మాండంగా స్వాగతం పలికారు. ఆమెకు స్వాగతం ఇచ్చిన వారిలో కేంద్రమంత్రులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు శాసన సభ్యులు మున్నగువారు ఉన్నారు.

తన కొడుకు శ్రీ సంజయ గాంధి, దేశీయాంగశాఖసహాయమంత్రి శ్రీ వోంగ్‌సుహాతాలతో వచ్చిన ప్రధాని విమానంనుంచి బయటికి రాగానే ఆమెకు పూలదండలు వేసి గౌరవించిన వారిలో రక్షణ మంత్రి శ్రీ బన్సీలాల్, శ్రీ ఎస్. ఎస్. తాలిబ్, దేశ నుంతటినుంచి వచ్చిన కాంగ్రెస్‌నాయకులు ఉన్నారు. స్వాగత సంఘం స్త్రీవాలంటీర్లు హారతి ఎట్టారు.

దేశ సమస్యల పరిష్కారం: నిజలింగప్ప సూచన

బెంగుళూరు, డిశంబరు 28: మహాత్మా గాంధి సూచించిన నిర్మాణాత్మక కార్యక్రమాలను అనుసరించటంవల్లనే దేశంలో దారిద్ర్యము, నిరుద్యోగ సమస్యలు పరిష్కారం అవుతాయని పాత కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎస్. నిజలింగప్ప, నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో స్పష్టం చేశారు.

ఈ రంగానికి సరైన సదుపాయం అంతసులభంగా లభించడంలేదన్న ఫిర్యాదులగురించి ప్రస్తావిస్తూ, అర్హతగల లఘుపరిశ్రమలకు ఆర్థిక సహాయం కల్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, అయితే సరైనతీరు కొంతవరకు అదుపులోనుండటం అవసరమని పేర్కొన్నారు.

విశ్వపరిణామ రహస్యం

మదరాసు, డిసెంబరు 28: మన్వంతర కాల పరిమాణసిద్ధాంతం విశ్వ పరిణామ రహస్యాలకు కావలసిన ఆధారాలను వెల్లడిస్తుంది. గత ఆరు మన్వంతరాలు, ఇప్పుడు నడుస్తున్న ఈ ఏడవ మన్వంతరం విశ్వపరిణామంలోని ఏడు దశలను తెలియ చేస్తాయి.

దివ్య జ్ఞాన సమాజం శతాబ్ద్యుత్సవాలలో ప్రాచీన భారత చరిత్ర నాగరికతలలో పండితుడైన శ్రీ ఎస్. ఎల్. ధని సమర్పించిన పత్రంలో ఈ విషయం వివరించడ మైంది. పురాణాలలో చెప్పబడి ఉన్న ఈ మన్వంతర సిద్ధాంతాన్ని పరిశీలించగా విశ్వ పరిణామ రహస్యాలు 2వేల మిలియన్ల సంవత్సరాల క్రితం సూర్యకుటుంబం ఏర్పడటం, 500 మిలియన్‌సంవత్సరాల క్రితం ప్రాణికోటి తగినంతగా ఉద్భవించడం, కొన్ని మిలియన్ సంవత్సరాల క్రితం మానవుడు అవతరించడం గురించి అధునాతన శాస్త్రీయ ధృక్పథాన్ని అది సమర్థిస్తోందన్న నిర్ణయానికి తాము రాగలిగామని ఆయన అందులో పేర్కొన్నారు.

హరియానా ప్రభుత్వ డిప్యూటీ కార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీ ధని, మన్వంతర కాలగమనంలోని ఏడు దశలు స్వాయంభువ, స్వారోచిష, ఉత్తమ, తామస, రైవత, చక్షుష, వైవస్వతాలని వివరించారు.

120 మిలియన్ సంవత్సరాల క్రితం వైవస్వత మన్వంతరం ప్రారంభమైనప్పుడు మానవుడు అవతరించ డన్నా రాయన.

మన్వంతరాల పేర్ల శబ్ద లక్షణాన్ని పరిశీలించి తా మీ నిర్ణయానికి వచ్చామని శ్రీ ధని తెలియ జేశారు. సంస్కృత భాషలోని ఈ పేర్లన్నీ పురాణాల్లో ఉన్నాయి. 2500 సంవత్సరాం క్రితం ఈ పురాణాలు గ్రంథస్తం అయినాయి.



29 వేలజీర్ణదేవాలయాలకు టి.టి.డి. సహాయం

తిరుమల, డిసెంబరు 28: రాష్ట్రంలో జీర్ణావస్థలోవున్న 29 వేల దేవాలయాలను పునరుద్ధరించడానికి నిధులను కేటాయించిన తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మసంఘం కృషిని దేవాదాయ ధర్మాదాయశాఖమంత్రి శ్రీ రాజాసాగి సూర్యనారాయణరాజు అభినందించారు.

తిరుపతిలో స్త్రీల పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభోత్సవ సందర్భంగా పూజను నిర్వహిస్తూ, తిరుమల తిరుపతి దేవస్థాననిధులను సద్వినియోగపరుస్తూ మరిన్ని ధర్మకార్యాలు నిర్వహించాలని ఆయన సూచించారు.

అంతర్జాతీయ వనితా సంవత్సరం ముగియకుండానే ఈ కళాశాల ప్రారంభమవుతుందని ధర్మకర్తల సంఘం కార్యనిర్వహణ అధికారి శ్రీ పి. ఎస్. రాజగోపాలరాజు ఎఫ్. వి. జి. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. రామిరెడ్డి ప్రసంగించారు.

(స్వ. వి)

చండీగడ్‌లో బారువాకు ఘన స్వాగతం: ఊరేగింపు

చండీగడ్, డిసెంబరు 28: 75 వ అఖిల భారత కాంగ్రెస్ మహా సభలకు అధ్యక్షత వహించే నిమిత్తం పార్టీ అధ్యక్షుడు శ్రీ దేవకాంత్ బారువా ఇటీ నేడిక్కడికి వచ్చినప్పుడు అందంగా అలంకరించుకున్న చండీగడ్ నగరం ఆయనకు ఘన స్వాగతం పలికింది.

అందంగా అలంకరించిన టాపురేనికారులో పతాకాలు, బానర్లతో అలంకరించిన నగర వీధులవెంట ఊరేగింపుగా ఆయనను తీసుకు పోతూవుండగా అంతకు కొన్ని గంటలముందే వీధుల కిరువైపుల చేరిన ప్రజానీకం ఆయనకు జయ జయ ధ్వనులు పలికింది. వారి అభినందనాలను ఆయన ముకుళిత హస్తాలతో స్వీకరిస్తూ ముందుకు సాగారు. ఆ వాహనంపీట నారితోపాటు ఆయన పక్కనే, గ్యానీ జైల్‌సింగ్ మున్నగు పంజాబ్ నాయకులు కూర్చుని ఉన్నారు. 20 కిలో మీటర్ల పొడుగున సాగిన ఆ ఊరేగింపు మధ్యభాగంలో ఆయన ఆసీనులైన ట్రక్కు ఉంది.

ఊరేగింపు ముందు భాగంలో బాండు వాద్యాలు, ఆ వెనుక సేవాదళ వాలంటీర్లు నడిచారు. వెనుకభాగానగల వివిధ రకాల వాహనాలలో పంజాబ్ మంత్రులు, ఇతర పార్టీ నాయకులు కూర్చునో నుంచునో కనిపించారు.

అక్కడక్కడ నూర్గంలో కట్టిన బానర్ల మీద కాంగ్రెస్‌పార్టీ నాయకత్వం, ప్రధాని ప్రకటించిన 20 అంశాల కార్యక్రమాన్ని అభినందించే నినాదాలు రాసి ఉన్నారు. నూర్గమంతటా అక్కడక్కడ మొత్తం 75 వ అర్చలు 75 వ మహాసభలను సూచిస్తూ నిర్మించబడిఉన్నాయి. పంజాబ్ రాష్ట్రం వ్యవసాయ, పారిశ్రామిక, నీటిపారుదల, విద్యుదుత్పత్తి, పశుగణాభివృద్ధి రంగాలలో సాధించిన విజయాలను చిత్రించే 12 రకాల వాహనాలు ఊరేగింపు వెంట నడిచాయి. ఎక్కడ చూచినా జాతీయ పతాకంలోని కాషాయం, శ్వేత, హరిత వర్ణాలే కనిపించాయి.

తెల్పని గల మేషధారులైన సేవాదళ్ వాలంటీర్లు స్కూటర్లు, జీపులు, ఎక్కి ఊరేగింపును నడిపించారు. నూర్గం పొడుగునా అందమైన దుస్తులు ధరించిన జన సమూహాలు, ఊరేగింపును లింకించాయి.

గుప్తధనం వెల్లడికి గడువు ఇక 3 రోజులే

న్యూఢిల్లీ, డిసెంబరు 28: స్వచ్ఛందంగా గుప్తధనాన్ని వెల్లడించే పథకం గడువును పొడిగించాలన్న విజ్ఞప్తులను కేంద్రప్రభుత్వం తిరస్కరించిందని అధికార ప్రతినిధి ఒకరు తెలియ జేశారు.

అంతర్జాతీయ తపాలా ఛార్జీల పెంపు

న్యూఢిల్లీ, డిసెంబరు 28: జనవరి 1 నుంచి విదేశాలకు పంపే పోస్టు కార్డులు, ఎయిర్ మెయిల్ పోస్టుకార్డులు, ఉత్తరాలు, అచ్చయిన కాగితాలు, వార్తా పత్రికలు, చిన్న పేకెట్లు, పెద్ద సంచులు,ఏరోగ్రాములు పోస్టల్ చార్జీలు పెరుగుతున్నాయి. ఈ విషయం అధికార ప్రకటన ఒక దానిలో తెలియచేశారు.

ఆఫ్గనిస్తాన్, బర్మా, శ్రీలంక, మాల్దీవులు మినహా ఇతర దేశాలకుపంపే ఏరోగ్రాముల చార్జీ రు. 1—25 నుంచి రు. 1.60 కి పెరుగుతుంది. ఈ దేశాలకు మాత్రం ఇది రు. 1.20 నుంచి రు. 1.40 పెంచుతారు.

ఆఫ్గనిస్తాన్, బర్మా, శ్రీలంక, మాల్దీవులకు పంపే ఎయిర్ మెయిల్ పోస్టు కార్డు ధర 90 పైసలనుంచి 120 పైసలకు పెరుగుతుంది. ఇతర దేశాలకు వెళ్లే ఈ ఉత్తరం ధర రూపాయినుంచి 140 పైసలకు పెంచుతారు.

20 గ్రాములలోపు బరువుగల భూమిపై పంపే విదేశాలకు పంపే పోస్టు కార్డులు, ఎయిర్ మెయిల్ పోస్టుకార్డులు, ఉత్తరాలు, అచ్చయిన కాగితాలు, వార్తా పత్రికలు, చిన్న పేకెట్లు, పెద్ద సంచులు,ఏరోగ్రాముల పోస్టల్ చార్జీలు పెరుగుతున్నాయి. ఈ విషయం అధికార ప్రకటన ఒక దానిలో తెలియచేశారు.

ఆఫ్గనిస్తాన్, బర్మా, శ్రీలంక, మాల్దీవులు మినహా ఇతర దేశాలకుపంపే ఏరోగ్రాముల చార్జీ రు. 1—25 నుంచి రు. 1.60 కి పెరుగుతుంది. ఈ దేశాలకు మాత్రం ఇది రు. 1.20 నుంచి రు. 1.40 పెంచుతారు.

ఆఫ్గనిస్తాన్, బర్మా, శ్రీలంక, మాల్దీవులకు పంపే ఎయిర్ మెయిల్ పోస్టు కార్డు ధర 90 పైసలనుంచి 120 పైసలకు పెరుగుతుంది. ఇతర దేశాలకు వెళ్లే ఈ ఉత్తరం ధర రూపాయినుంచి 140 పైసలకు పెంచుతారు.

20 గ్రాములలోపు బరువుగల భూమిపై పంపే విదేశాలకు పంపే పోస్టు కార్డులు, ఎయిర్ మెయిల్ పోస్టుకార్డులు, ఉత్తరాలు, అచ్చయిన కాగితాలు, వార్తా పత్రికలు, చిన్న పేకెట్లు, పెద్ద సంచులు,ఏరోగ్రాముల పోస్టల్ చార్జీలు పెరుగుతున్నాయి. ఈ విషయం అధికార ప్రకటన ఒక దానిలో తెలియచేశారు.

ఆఫ్గనిస్తాన్, బర్మా, శ్రీలంక, మాల్దీవులు మినహా ఇతర దేశాలకుపంపే ఏరోగ్రాముల చార్జీ రు. 1—25 నుంచి రు. 1.60 కి పెరుగుతుంది. ఈ దేశాలకు మాత్రం ఇది రు. 1.20 నుంచి రు. 1.40 పెంచుతారు.

ఆఫ్గనిస్తాన్, బర్మా, శ్రీలంక, మాల్దీవులకు పంపే ఎయిర్ మెయిల్ పోస్టు కార్డు ధర 90 పైసలనుంచి 120 పైసలకు పెరుగుతుంది. ఇతర దేశాలకు వెళ్లే ఈ ఉత్తరం ధర రూపాయినుంచి 140 పైసలకు పెంచుతారు.

లఘు పరిశ్రమలు ఉత్పత్తి పెంచాలి: రాష్ట్రపతి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిశంబరు 28: లఘుపరిశ్రమలు ఉత్పాదకశక్తిని పూర్తిగా వినియోగించుకోవాలని, సామాన్యప్రజలు ఎక్కువగా వాడే వస్తువులను తక్కువ ధరకు ఉత్పత్తి చేయాలని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ కోరారు.

భారత్‌లోని లఘుపరిశ్రమల సంఘాల సమాన్య 15వ వార్షికోత్సవాలను ప్రారంభిస్తూ, 20 సూత్రాల ఆర్థికకార్యక్రమాల లక్ష్యాలను సాధించడానికి లఘుపరిశ్రమలు ఎన్నోరంగాలలో ముఖ్యమైన పాత్ర నిర్వహించవలసివుందని రాష్ట్రపతి అన్నారు.

ప్రస్తుతం ఉత్పత్తిని అధికం చేయవలసి వున్నదని, ఇందుకుగాను పరిశ్రమలు తమ ఉత్పాదక శక్తినంతటినీ పూర్తిగా వినియోగించుకోవాలని రాష్ట్రపతి నిజ్ఞప్తిచేశారు.

లఘుపరిశ్రమల అభివృద్ధికి కానూ యంత్ర పరికరాల ఆధునికీకరణ అవసరమని, అంతేగాక ఈ పరిశ్రమల దృక్పథంలో కూడా మార్పు రావాలని ఆయన అన్నారు. దశలవారీగా లఘుపరిశ్రమలను అధునీకరించడానికి, లఘుపరిశ్రమల అభివృద్ధి సంస్థ తలపెట్టిన కార్యక్రమం అనుకున్న ఫలితాలను సాధించగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

సరుకు నాణ్యతను ధరను నిర్లక్ష్యం చేయడం మంచిదికాదని లఘుపరిశ్రమలకురాష్ట్రపతి హితవు చెప్పారు. సరుకు విక్రయించే వారి షష్టా యిష్టాలకు అనుగుణంగా వ్యాపారం

హైదరాబాద్ వాతావరణం

హైదరాబాద్, డిశంబరు 29: నిన్న వాతావరణం నిన్న యీ విధంగావుంది:—

అధిష్ఠం:	25 సె.
అల్పోష్ణం:	11 సె.
తేమ:	40 శాతం.

నేటిరాత్రి ఉష్ణోగ్రత పెరగవచ్చు.

ప్రధాని శ్రీమతి గాంధి రాక

చండీగడ్, డిసెంబరు 28: భారత జాతీయ కాంగ్రెస్ 75వ మహా సభలలో పాల్గొనేందుకు గాను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి భారత వైమానిక దళం వారి విమానంలో ఇవాళ సాయంత్రం ఇక్కడికి వచ్చారు.

తేత పసుపు రంగుచీర, శాలువ ధరించి, విమానం దిగిన ప్రధానికి ప్రజలు పెద్ద సంఖ్యలో బహ్మాండంగా స్వాగతం పలికారు. ఆమెకు స్వాగతం ఇచ్చిన వారిలో కేంద్రమంత్రులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు శాసన సభ్యులు మున్నగువారు ఉన్నారు.

తన కొడుకు శ్రీ సంజయ గాంధి, దేశీయాంగశాఖసహాయమంత్రి శ్రీ వోంగ్‌సుహాతాలతో వచ్చిన ప్రధాని విమానంనుంచి బయటికి రాగానే ఆమెకు పూలదండలు వేసి గౌరవించిన వారిలో రక్షణ మంత్రి శ్రీ బన్సీలాల్, శ్రీ ఎస్. ఎస్. తాలిబ

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి

అంధ్రప్రదేశ్ ప్రభుత్వ అటవీ శాఖ

ఆత్మకూరు, కర్నూల్ జిల్లా

చిల్లర ఫలసాయం వేలము

కర్నూలు జిల్లా, ఆత్మకూరు అటవీశాఖ మండలములోని దోర్నాల రేంజి పరిధిలోని 1976—77 సంవత్సరపు చిల్లర ఫలసాయముల యిజారా వేలము శ్రీ ఆత్మకూరు అటవీ మండలాధికారిగారివద్ద గాని, వారి ప్రతినిధిచేగాని ఆత్మకూరు అటవీమండల కార్యాలయము: అవరణలో 9—2—76 తేదీ ఉదయము 11 గంటలకు ప్రారంభింపబడును. వేలము వివరములు, నాటి నిబంధనలు ఆత్మకూరు అటవీ మండలాధికారి గారిదండి పొందవచ్చును.

స్థలం: ఆత్మకూరు (కర్నూలు జిల్లా) తేది 13.12.75

(సం) ఎస్. రామకృష్ణారావు, అటవీమండలాధికారి, ఆత్మకూరు.

DIPR No. 1630 advt/75

అంధ్రప్రదేశ్ ప్రభుత్వం—అటవీశాఖ

వేలము ప్రకటన

ఇందుమూలమున సమస్త జనులకు తెలియజేయడము యేమనగా, హైదరాబాదు ఫారెస్టు డివిజనుకు చెందిన కర్రకూపులు, రేంజెక్కు మరియు తంగేడుచెక్క యానిట్సు 1976 వ సంవత్సరమునకుగాను డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, హైదరాబాదు గారిచే తే ది: 18—12—1975 గురువారము రోజుకు బదులుగా తేది 3—1—1976 శనివారము రోజు ఉదయము 11.00 గంటలకు అటవీ శాఖ ముఖ్య సంరక్షణాధికారి కార్యాలయము అవరణలోగల హైదరాబాదు ఫారెస్టు డివిజను కార్యాలయములో వేలము వేయబడును.

వేలము వేయబడు యానిట్సు పూర్తి వివరములు మరియు వేలపు నిబంధనలు అటవీశాఖాధికారి కార్యాలయమునుండి పొందవచ్చును.

(బి. వెంకటనారాయణ)
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
హైదరాబాదు.

DIPR No. 1634/Advt/75

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

నీటిపారుదల – విద్యుత్‌శాఖ

(ప్రాజెక్టు విభాగము)

నాగార్జునసాగర్ ప్రాజెక్టు

కుడికాలువ

టెండర్ల వాయిదా ప్రకటన

నూపరింటెండింగు ఇంజనీరు, నాగార్జునసాగరు కెనాల్స్, ఒంగోలు వర్కులు వారిచే టెండరు నోటీసు నం. 5/75—76 (పకారము పిలువబడిన పనులకుగాను, టెండర్లు అలా దిగువ తెలియపరచిన విధముగా వాయిదా వేయబడినవి..

1. టెండర్లు తీసికొను ఆఖరుతేది 9.1.76 సాయంత్రము 4 గంటల వరకు. టెండర్లు అదే రోజు సాయంత్రము 4 గంటల 30 నిముషములకు తెరువబడును.
2. టెండరు ఫారములు కొనుట దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేది 30.12.75 సాయంత్రము 5 గంటల వరకు.
3. టెండరు ఫారములు ది 2.1.76 నుండి 5.1.76 వరకు ఆఫీసు పనివేళలు కాలములో పొందవచ్చును.

పైన తెలియ పరచిన టెండరు నోటీసులోని యితర నిబంధనలలో మార్పులేదు.

(సం) వి. వెంకటేశ్వరరావు,
నూపరింటెండింగు యింజనీరు.
నాగార్జునసాగరు కెనాల్సు వర్కులు, ఒంగోలు,
స్థలము: పెట్లూరు క్యాంపుకాలనీ, ఒంగోలు
తేది. 22—12—75.

పైరు సంరక్షణ సదుపాయంలో ఒక "గగన" సాధన!

విమానం మూలంగా క్రిమిసంహారిణి చల్లుటం.

గంటూరు మరియు ప్రకాశం జిల్లాలలో ప్రత్తి పంటను పిచ్చుకుంగా సంరక్షించుటకు "కోరోమాక్స్" క్రిమిసంహారిణి విమానం మూలంగా చల్లే సదుపాయమును డిసెంబరు 12 వ తేదీ నుండి అమలులో పెట్టారు.

సుమారుగా 3 వారములు కొనసాగే యీ పనిని పైరు సంరక్షణ పద్ధతులను, పైరు నష్టపరించిన బిలాలలోని ప్రత్తి సాగుబడిదారులు, ముఖ్యంగా చాలా బాధములను గడించుచున్నారు.

ఈ అదాయకరమైన "విమానం మూలంగా పంట సంరక్షణ" సదుపాయమును ఏర్పాటుచేసి, అమలు పరుస్తున్నవారు ప్రసిద్ధి పొందిన క్రిమిసంహారిణి మరియు వ్యాధినివారిణి మందులను తయారుచేయు "కోరమాండల్ ఇండస్ ప్రొడక్ట్సు" (ఎగ్మూరు, మద్రాసు—600008) సంస్థవారు. ఈ పదుపాయములో ఉపయోగించబడే 'కోరోటాక్స్' క్రిమిసంహారిణి కూడా వీరే తయారు చేస్తున్నారు.

శక్తివంతమైన క్రిమిసంహారిణి (పత్తి కాక, వరి, వేరుశనగ, సరస, తెరకు మొదలుగాగల పైర్లకు కూడా గొంగళి పురుగు, కాయపురుగు, దంటు/పండు రాలును పురుగులు, ఆకు పురుగులు, పేను మొదలుగాగల వాని బారినుండి సంరక్షించ గలిగేటంత శక్తివంతమైనది 'కోరోటాక్స్'. దాదాపుగాని, లోనికిపోయినా గాని విషంగా వ్యవహరించే 'కోరోటాక్స్' పైరుకు మంచిని చేకూర్చే తెనెటీగలకు నిరపాయకారి.

వ్యవసాయదారులకు విన్నపం

గుంటూరు మరియు ప్రకాశంజిల్లాలలోని వ్యవసాయదారులు, తమ ప్రత్తి పైరుకు ఆఖరుసారిగా ('కోరమాండల్' సంస్థ వారి మరొక తయారీయైన) 'కోరోసల్ఫాన్' క్రిమిసంహారిణిని కూడా పిల్లుటకు ఏర్పాటు చేయవలసిందిగా కోరినందువల్ల, ఈ పదుపాయాన్ని ఈ నెల 22—25 తేదీల మధ్య 'కోరమాండల్' సంస్థ వారిచే నిర్వహించబడింది.

ప్రపంచంలో జరిగిన అణుపరీక్షలు

డా॥ రామన్న వివరణ

నెహరు, డిసెంబరు 28: ప్రపంచంలో జరిగిన అణు పేలుడు పరీక్షలలో కొద్ది శాతం మాత్రమే శాంతియుత ప్రయోజనాలకోసం నిర్వహించబడినవి వాటి లాగ పరిశోధన కేంద్రం డైరెక్టరు డా. ఎల్. రామన్న చెప్పారు.

"అణు విద్యుచ్ఛక్తిని, పారిశ్రామిక రాష్ట్రాలలో అణుపేలుళ్ళు" అనే అంశంపై యిచ్చిన ఉపన్యాసంలో పాల్గొంటూ అయన యిలా అన్నారు: "గత సెప్టెంబరు 15 వరకు అయిదు 366 అణు పేలుడు పరీక్షలు జరిపింది. వీటిలో 53 మాత్రమే శాంతియుత ప్రయోజనాలకు ప్రత్యేకించబడినవి. రష్యా మొత్తం 129 అణు పరీక్షలు జరిపింది. అమెరికా 14 శాంతియుత ప్రయోజనాలకు ఉపయోగపడినవి. ఇంగ్లండు, ఫ్రాన్సు 1 అణు పరీక్షలు జరిపాయి. వీటిలో ఒక్కటి మాత్రం శాంతియుత ప్రయోజనాలకి ఉద్దేశించబడినది కేవలం.

ఫ్రాన్సు 13, చైనా 1 (అణుపరీక్షలు శాంతియుత ప్రయోజనాలకుగాను) జరిపాయి. ఫ్రాన్సు చేస్తున్న పరీక్షలు భూతలంపై జరుగుచుండగా అది చివరుల్లకు గురిఅయింది.

నోబెల్ బహుమతి గ్రహీతకు ఉస్మానియా డాక్టరేట్ బిరుదు

హైదరాబాదు, డిసెంబరు 28: ప్రముఖ రాష్ట్రపతులు (నోబెల్ లారేట్) మాడమ్ కార్లా హెర్నాండెజ్ కి ఉస్మానియా 1వ తేదీ: ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మెడికల్ సైన్సెస్ (కళ)లో బంగారు (పత్రిక ప్రధాన కోర్టుమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం "డాక్టర్ ఆఫ్ సైన్సెస్" బిరుదు ప్రదానం చేస్తుంది. కొనాడా జాతీయ పరిశోధనా సంస్థలో భౌతిక శాస్త్ర విభాగం అధ్యక్షురాలుగా ప్రొఫెసర్ కార్లా 1972 లో పొందిన బహుమతిని పంచిన విషయం తెలిసినదే.

కోర్టుల పాలనాధికారంపై పరిమితి సబబే: బారువా

చండీఘడ్, డిసెంబరు 28: ప్రజా శ్రేయస్సు దృష్ట్యా కోర్టుల పాలనాధికారంపై పరిమితులను విధించడం ప్రజాస్వామ్యానికి అనుగుణమైనది మాత్రమే కాకుండా సమర్థనీయమైనది కూడానని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా ఉటంటించారు.

75 వ కాంగ్రెసు మహాసభలు ముందు రోజున ఆయనతో జరుపబడిన ఇంటర్వ్యూలు సెలెక్ట్ ఉపసంఘాధ్యక్షుడు శ్రీ యజ్ఞ ప్రకటించారు. ఈ ఇంటర్వ్యూలో శ్రీ బారువా రాజ్యాంగం ఎప్పటికప్పుడు సమాజంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా రూపొందుతూ ఉండాలని, తాము భూసంస్కరణల చట్టాలను ప్రవేశపెట్టామని, కోర్టులు అవి అమలు కాకుండా నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని, ఈ విధంగా ప్రజలకు న్యాయం జరుగలేదని తెల్పారు. జనసామాన్యానికి న్యాయాన్ని చేకూర్చడానికి తాము మరికొన్ని చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు.

మిగులు భూముల సంపాదికి ఎవరైనా అభ్యంతరం ఎందుకు చెప్పాలని, పట్టుదాన లోని అన్నులపై పరిమితి విధించడాన్ని ప్రజలు ఎందుకు వ్యతిరేకించాలని ఆయన ప్రశ్నించారు.

కోర్టుల పాలనాధికారంపై పరిమితులను విధిస్తే అది కోర్టులు, సార్వభౌమత్వ మధ్య సంఘర్షణకు దారితీయదా అన్న ప్రశ్నకు సమాధానంగా ప్రజాస్వామ్యం లేక సోతే కోర్టుల గురించి ఎవరు పట్టించుకుంటారని శ్రీ బారువా అడిగారు. ప్రజలు ఎన్నికలలో తమ తీర్పు ఇస్తారని, ఎన్నికల ద్వారా పార్లమెంటు, శాసనసభలు ఏర్పాటు చేయబడతాయని ఆయన చెప్పారు.

చట్టాలను సవరించే అధికారం పార్లమెంటుకు ఉన్నదని, పోరాటం అన్నది ప్రజాస్వామ్యానికి మూలమని, అది లేకుండా ప్రజాస్వామ్యం వర్ధిల్లదని, ప్రజాస్వామ్యం లేకుండా పోతే, ప్రజలు కోర్టుల గురించి పట్టించుకోకపోతే లేని నియంత్రణలు అవుతుందని ఆయన వివరించారు.

ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామిక వ్యవస్థలు, కోర్టుల గౌరవాన్ని నిలబెట్టాలని, కోర్టులు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, అప్పుడు రెండిటి మధ్య సంఘర్షణ తలెత్తదని ఆయనచెప్పారు. ఏ శాసనమైనా సామాజిక కార్యక్రమాభివృద్ధికి అవరోధం కలిగిస్తే ప్రజల అభీష్టమే దానికి రాజ్యాంగబద్ధమైన నివారణోపాయమని ఆయన తెలియజేశారు.

పులివెందల మహిళామండలి భవన నిర్మాణానికి సహాయం

పులివెందల, డిసెంబరు 28: పులివెందుల మహిళామండలి అధ్యక్షురాలు కలెక్టర్‌కు ఒక వినతిపత్రం సమర్పించారు. మహిళామండలి భవన నిర్మాణానికి తోడ్పడవలసినదిగా ఆమె కలెక్టర్‌ను కోరారు. ఈ భవనానికి తగిన స్థలాన్ని కేటాయించవలసినదిగా జమ్మలమడుగు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ పి. కృష్ణారావును పులివెందల తహసీల్దారును కలెక్టరు ఆదేశించారు.

ఆర్థిక సహాయం విషయంలో జిల్లా పరిషత్, లేక వందాయతీ సమితి తాలూకా స్థాయిలు, పిల్లల సంక్షేమనిధులకు ప్రత్యేకించిన నిధులనించి కొంత మొత్తం సమకూర్చబడుతుందని కలెక్టరు చెప్పారు.

జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీని ఎన్నిక చేసే సందర్భంలో యిందుకు సంబంధించిన సంఘం, పులివెందల గ్రామ పంచాయితీ సాధించిన ఘన విజయాలను తలిచి చేసింది. (శ్రీ పి. ఎల్. నంజీవరెడ్డి అధ్యక్షులుగా వున్న యీ సంఘంలో జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఆర్. సూర్యనారాయణరెడ్డి, కమలాపురం సమితి అధ్యక్షుడు శ్రీ పి. వెంకటరెడ్డి, జమ్మలమడుగు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్, జిల్లా సహకార సమితి అధికారి సభ్యులుగా వున్నారు.

గత సంవత్సరం, పులివెందల గ్రామ పంచాయతి ఉత్తమమైనదిగా నిర్ణయించబడింది.

ముఖ్యమంత్రికి కైకలూరు బాంకు డైరెక్టరు వినతి

హైదరాబాదు, డిసెంబరు 28: కృష్ణా జిల్లా కైకలూరు భూమి తనఖా బాంకు డైరెక్టరు శ్రీ పింగా అంజనేయులు చేసిన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును కలిసి, కౌలేరు సరస్సు అభివృద్ధి సంఘంలో తమ బాంకుకు ప్రాతినిధ్యం కల్పించమని కోరారు.

మధ్య పరిశ్రమ అభివృద్ధిపట్ల తమ బాంకు ప్రత్యేక ఆసక్తిని, శ్రద్ధను చూపుతూ, తగు సెట్టుబడులు పెడుతున్న దృష్ట్యా ఈ ప్రాతినిధ్యం కల్పించడం న్యాయమని ఆయన ఒక వినతి పత్రంలో పొందించారు. కౌలేరు సరస్సు ప్రాంతంలో కోటి రూపాయల సెట్టుబడితో ఒక మత్స్య పరిశ్రమాభివృద్ధి పథకాన్ని రాష్ట్ర కేంద్ర భూమి తనఖా బాంకు అమలు చేయుతోన్నందువల్ల కైకలూరులో అధికారుల పాలకార్యార్థం ఒక అతిథి గృహం నిర్మించాలని కూడా ఆయన అర్థించారు.

కౌలేరు సరస్సు అభివృద్ధి పట్ల శ్రద్ధ వహిస్తున్నందుకు ముఖ్యమంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుచ్ఛక్తి: రాత్రి, పగలు వాడకాలకు వేర్వేరు రేట్లు

హన్మకొండ, డిసెంబరు 28: జిల్లాలో గోకిలు, పిగాసు సంబంధించిన ప్రధాన పథకాలు పల్లెలు అభివృద్ధి జరుగుతున్నవి అని అన్నారు.

కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ జగ్జీవన్‌రాం రేపు పిడ్డోలు ప్రజలంగలో ఇలా అన్నారు. "రాత్రి పూట ఉదాత్ల పల్లెలో అర్థిక సమస్యలు తగినవి రకపడడం మూలాన్ నెమ్మదిగా చస్తు, సమ్యగరం నీటి పారుదల పథకాలు వేగంగా కొనసాగేందుకు వీలు ఏర్పడింది."

1974లో దేశంలో కేవలం 6500 పంపు సెట్లు, గొట్టపు బావులు వుండేవి. గత మార్చినాటికి వీటి సంఖ్య 26 లక్షలకు చేరిందని శ్రీ రామ్ వివరించారు.

భూగర్భ జలసంపద అభివృద్ధి గ్రామీణ ప్రాంతాల విద్యుదీకరణ మీద ఆధారపడి వుంది. అందువల్ల విద్యుదుత్పత్తి పెంచడానికి, దానిని సరఫరా చేసేందుకు పంపిణీకి అవసరమైన సౌకర్యాలకు ఎక్కువ పెట్టుబడి జరుగవలసిన్నదనుకున్నారు.

ప్రణాళికా సంఘం అనుమతి ముందుగా పొందకుండానే ఒక మెగావాట్ వరకు విద్యుత్ఉత్పత్తి చేసే పథకాల అమలుకు రాష్ట్రాలు విద్యుత్మండలులకు గ్రామీణ విద్యుదీకరణ సంస్థ అంగీకరించాలని, సమాజ పంపింగ్ పథకాలను ప్రోత్సహించి ఉన్న నీటివనరులను అందరూ వినియోగించు కునేందుకు వీలు కల్పించాలని, రాష్ట్రాల ప్రణాళికా వ్యయంలో 10 శాతం గ్రామీణ విద్యుదీకరణకు కేటాయించాలని ఈ సదస్సు ప్రభుత్వానికి సిఫార్సుచేసింది.

రాడికల్ హ్యూమనిస్ట్ సమావేశం ప్రారంభం

అహ్మదాబాద్, డిసెంబరు 28: అఖిల భారత రాడికల్ హ్యూమనిస్ట్ సంస్థ మూడు రోజుల సమావేశం 26 వ తేదీన ఇక్కడ ప్రారంభమైంది.

హక్కులనూ — సామాజిక బాధ్యతలనూ గుర్తెరిగిన ప్రజాస్వామ్య సమాజాన్ని నిర్మించటంలో రాడికల్ హ్యూమనిస్టులు తమ పాత్ర నిర్వహణను కొనసాగించాలని సమావేశాన్ని ప్రారంభించిన ప్రముఖవిద్యావేత్త శ్రీ లక్ష్మణ్ శాస్త్రి జోషి అర్థించారు.

ప్రముఖ పరిశ్రమికవేత్త శ్రీ జె. బి. సాన్. వాడియా సభకు అధ్యక్షత వహించారు. దేశంలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన 150 మంది ప్రతినిధులు పాల్గొంటున్న ఈ సమావేశానికి ప్రముఖ అమెరికన్ హ్యూమనిస్ట్ డా. ఎల్. కుర్జ్‌జుకూడ హాజరైనారు.

బండి బావిలో పడి ముగ్గురు వ్యక్తులు, ఒక ఎద్దు దుర్మరణం

హైదరాబాదు, డిసెంబరు 27: రెండు బండి బావిలో పడడంవల్ల ముగురు వ్యక్తులు, ఒక ఎద్దు మరణించినట్లు తెలుస్తున్నది.

పోలీసు సమాచారం ప్రకారం: రాజేంద్రనగర్ మండలం సనోజిగూడ వద్ద నివసించిన నూనెకొండ పాపమ్మ, బర్మా వెంకటలక్ష్మి, సత్యనారాయణ, ఇంటి వెంకటరమణ, బర్మా సుబ్బమ్మ, సుబ్బరాయుడు, ఎడుకొండ పోచయ్య, సత్యనారాయణ—అనే ఎనమందుగురు రెండెడ్ల బండిపై మురారిలో జరిగే దుర్గమ్మ ఉత్సవానికి బయలుదేరారు. రాత్రి 3 గంటలకు ఉత్సవప్రదేశానికి చేరుకున్నారు. బండిని ఒక మామిడితోటలో వుంచి, అంతా ఉత్సవంలో పాల్గొనాలనుకున్నారు. చీకటిలో సైన వరలులేని నూతిలో బండి పడిపోవడం వల్ల నీటిలో మునిగి ముగ్గురు వ్యక్తులు, ఒక ఎద్దు దుర్మరణానికి గురిఅయ్యారు. తక్కినవారిని బండి లోలుతున్న సత్యనారాయణ మరణించినవారిలో నూనెకొండ పాపమ్మ (50 ఏళ్ళు), బర్మా వెంకటలక్ష్మి (4 ఏళ్ళు), సత్యనారాయణ (4 ఏళ్ళు) వున్నారు.

3 జిల్లాలలో గిరిజన సంక్షేమ సంస్థచే లెవీ ధాన్యం సేకరణ

హైదరాబాదు, డిసెంబరు 28: నిజాం (ప్రాంతానికి అదిలాబాద్, ఖమ్మం, ఆంధ్ర జిల్లాలలో గిరిజన సహకార సంస్థ లెవీ ధాన్యం సేకరించు పథకమును రూపొందించింది. గిరిజన సంక్షేమ శాఖామంత్రి శ్రీ భక్తం నరసింహులు సమీక్షా సమావేశంలో రాష్ట్రంలో అమలు జరుగుతున్న గిరిజన సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించింది.

గ్రామీణ ఉద్యోగ భద్రత, నీటి పన్ను ప్రాంతాలలో కనీసవేతన చట్టం అమలు, గిరిజన సంక్షేమ కార్యక్రమాలను విస్తృతపరిచి పని చేయించాలని రాష్ట్ర విద్యుత్మండలిని కోరాలని తీర్మానించింది. రాష్ట్ర మంతటా 481 గ్రామాల విద్యుదీకరణకు రు. 5 కోట్లు, ఈ సంవత్సరి బడ్జెట్ చేస్తుంది.

గిరిజనులో విద్యావంతులైన నిరుద్యోగులు ఎందరు ఉన్నారో గ్రహించి వారికి సేవలందిస్తుందని మంత్రి చెప్పారు. గిరిజనుల అవసరాలు తీర్చేందుకు 15 వేల టన్నుల ధాన్యం సేకరించాలని ఈ సంస్థ సభకు చెప్పుకున్న దన్నారు.

ఈ ధాన్యం నిల్వ చేసేందుకు కొన్ని గోదాములను, విజయనగరంలో ఒక బియ్యం మిల్లును నీరు బాడుగకు తీసుకున్నారని అయన అన్నారు.

గిరిజన ప్రాంతాలలో గోదాములసౌకర్యం అభివృద్ధి చేసుకునేందుకు గానూ ఈ సంస్థకు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ రు. 25 లక్షలు ఇచ్చిందని మంత్రి వివరించారు.

గిరిజనుల అవసరాలు సమకూర్చేందుకు ఈ సంస్థ నిర్వహిస్తున్న 402 డిపోలను, రెండు సెలవులు గిరిజనులకు ఒక డిపో చొప్పుండే విధంగా 500లు పెంచుటకు నిర్ణయించినది అని మంత్రి తెలియ చేశారు.

నిమ్న ఖర్చుతో జరిగిన గిరిజన సంక్షేమ సభా సంఘ సమావేశంలో రాష్ట్రంలో అమలు జరుగుతున్న గిరిజన సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించింది.

గ్రామీణ ఉద్యోగ భద్రత, నీటి పన్ను ప్రాంతాలలో కనీసవేతన చట్టం అమలు, గిరిజన సంక్షేమ కార్యక్రమాలను విస్తృతపరిచి పని చేయించాలని రాష్ట్ర విద్యుత్మండలిని కోరాలని తీర్మానించింది. రాష్ట్ర మంతటా 481 గ్రామాల విద్యుదీకరణకు రు. 5 కోట్లు, ఈ సంవత్సరి బడ్జెట్ చేస్తుంది.

గిరిజనులో విద్యావంతులైన నిరుద్యోగులు ఎందరు ఉన్నారో గ్రహించి వారికి సేవలందిస్తుందని మంత్రి చెప్పారు. గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించు సందర్భంగా రకరకాల పనిముట్లు, విత్తనాలు, పశువులు పోలి నట్లు, తెలియ చేశారు.

దణ్ణాపురం శ్రీ ఆంజనేయ స్వామి యువజనసంఘ సమావేశము

ఆదోని, డిసెంబరు 28:— దణ్ణాపురం శ్రీ ఆంజనేయ స్వామి యువజన సంఘ సమావేశంలో కార్యదర్శి శ్రీ కే. వీరన్న నివేదిక చదివారు.

గ్రామ పాఠశాల అవసరాలకు భవనం పుంచటానికి, (శమదానం ద్వారా ఆటస్థలం ఏర్పాటు చేసుకోవటానికి ఆర్థిక వనరులు సమకూర్చు కొనటానికి బలహీన వర్గాలకు ఇండ్ల స్థలములు, బుణములకు గాను (ప్రభుత్వమును కోరటానికి (ప్రధాని ఇందిరా గాంధి 20 అంశముల పథకమును బలపరచటానికి ఏకగ్రీవంగా తీర్మానించారు. (గంథాలయ స్థాపనకు కర్నూలు జిల్లా సెంట్రల్ లైబ్రరీ అధికారులను సహాయము అర్థించాలని యీ సమావేశము తీర్మానించింది.

గ్రామీణ రేడియోగోష్ఠి

గ్రామ సర్పంచ్ శ్రీ బి. సంజీవగౌడు గ్రామీణ రేడియో గోష్ఠి కార్యక్రమములకు (ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమము (ప్రాధాన్యతను వాలాజా పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు శ్రీ టి. కృష్ణమూర్తి వివరించారు. ఈ గోష్ఠికి శ్రీ జి. ఆదిగౌడు, అధ్యక్షులు గాను, శ్రీ కే. పల్లన్న ఉపాధ్యక్షులు గాను, శ్రీ కే. వీరన్న కార్యదర్శిగాను, ఎన్నికయ్యారు. సభ్యుల కర్తవ్యాన్ని గురించి (ప్రసారంలో మాట్లాడుతూ సూచించిన వివరములను వెంటనే (గామములో అందుబాటులో వచ్చునదిగా గోష్ఠి కన్వీనరు శ్రీ కే. వీరన్న నిజ్ఞప్తి చేశారు.

భారత్-రష్యా రెడ్‌క్రాస్ సంస్థల సమాయోధ్య

న్యూఢిల్లీ, డిసెంబరు 28 - భారత్—రష్యన్ రెడ్‌క్రాస్ సంస్థలు తమ కార్యకలాపాలూ, అనుభవాలూ సంబంధించిన సమాచారాలు ఒకరొకరు ఇతోధికంగా పంచుకోవాలని అంగీకరించాయి.

సోవియట్ రెడ్‌క్రాస్ (ప్రతినిధి బృందం భారత పర్యటన ముగించుకున్న సందర్భంగా దీనులు చేయబడిన నిర్ణయం (ప్రకటనలో ఈ విషయం వివరించ చేయబడింది. సోవియట్ బృందానికి సోవియట్ రెడ్‌క్రాస్ సంస్థ ఉపాధ్యక్షుడు శ్రీ పై. ఉస్టినోవ్ వారధ్యం వహించారు.

(ప్రపంచ శాంతికి దోహదం చేసే విషయాలలో ఒకటి అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థ కార్యకలాపాలే, అందువల్ల అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ కార్యక్రమాన్ని పూర్తిగా అమలు జరుపుతున్న అవసరం సంతృప్తిగా వుందని ఉభయ దేశాల సంస్థలూ ఉద్ఘాటించాయి.

సామాజిక వైద్య రంగంలో రెడ్‌క్రాస్ సంస్థ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయాలని, సరాలంలో వైద్య సహాయం అందజేయడానికి రెడ్‌క్రాస్ సంస్థలు విశేష (ప్రాధాన్యత యివ్వాలనీ ఉభయ పక్షాలూ అభిప్రాయపడ్డాయి.

శ్రీ సి. సుబ్రహ్మణ్యం సోమవారం విడుదల

న్యూఢిల్లీ, డిసెంబరు 28 : కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రమణ్యం ఆరోగ్యం బాగా మెరుగైంది. బహుశా సోమవారం నాడు శ్రీయుత అసుపత్రి నుంచి విడుదల కాగలరు.

ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జత్తి ఇరాక్ సుబ్రమణ్యాన్ని చూచి, వారి ఆరోగ్యం గురించి వివరాలు తెలుసుకున్నారు.

హిందూస్తాన్ నౌకా నిర్మాణ కేంద్రం కొత్త అధ్యక్షుడు

న్యూఢిల్లీ, డిసెంబరు 28 : హిందూస్తాన్ నౌకా నిర్మాణ కేంద్రం అధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టరుగా రియర్ అడ్మిరల్ శ్రీ కె. ఆర్. రామనాథ్ నియమితులైనారు.

ప్రస్తుతం అధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టరు అయిన శ్రీ ఎస్. బాలకృష్ణ మెట్టీ 31వ తేదీన ఉద్యోగ విరమణ చేయుగనే రామనాథ్ ఈ బాధ్యత స్వీకరిస్తారు.

బీహార్‌లో 200 మంది భూస్వాములచే ఆరువేల ఎకరాలు అప్పగింత

పట్నా, డిసెంబరు 28 : బీహార్‌లో 200 మందికి పైగా భూస్వాములు 6000 ఎకరాల పైచిలుకు మిగులు భూమిని (ప్రభుత్వానికి అప్పగించారని రాష్ట్ర ముఖ్యమంత్రి డా. జగన్నాథ మిశ్రా చెప్పారు.

నిధి రూపాలద్వారా (ప్రభుత్వం ఎన్ని సార్లు చేసినా 1974 వరకూ 8790 ఎకరాల మిగులు భూమిని మాత్రమే సేకరించటం సాధ్యమైందనీ, ఇందుకు 1175 ఎకరాలు మాత్రమే పంచటం జరిగిందనీ ఆయన అన్నారు.

(ప్రస్తుత (ప్రభుత్వం భూసంస్కరణల కార్యక్రమాన్ని త్వరితగతి చేయటానికి తీసుకున్న చర్యల ఫలితంగా 40 వేల ఎకరాల భూమిని సేకరించటం జరిగిందనీ, దానిని పంచటం జరుగుతున్నదనీ ఆయన అన్నారు.

లఘు పరిశ్రమలపట్ల ప్రభుత్వ వైఖరి: సమాఖ్య అసంతృప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 28: దేశంలోని పారిశ్రామిక ఉత్పత్తులలో 42 శాతం లఘు పరిశ్రమల రంగంలోనే తయారవుతున్న (ప్రభుత్వం ఈ రంగంపట్ల అంతగా శ్రద్ధ వహించటం లేదని లఘుపరిశ్రమల సంస్థల సమాఖ్య అభిప్రాయపడ్డారు శ్రీ హెచ్. ఎస్. భాటియా ఒక పత్రికా గోష్ఠిలో నొక్కి వక్కాణించారు.

గత సంవత్సరం ఈ రంగంలో రు 6200 కోట్ల విలువగల సరుకులు ఉత్పత్తి అయ్యాయి.

వెనుకబడిన (ప్రాంతాలలో లఘుపరిశ్రమలు (ప్రారంభించటానికి (ప్రస్తుతం (ప్రభుత్వం పెట్టుబడిలో ఇస్తున్న 15 శాతం సబ్సిడీ వల్ల అంతగా సత్ఫలితాలు లభించటం లేదని సమాఖ్య అభిప్రాయపడుతున్నది. భారీగా పెట్టుబడి పనులలోగలవారికి మాత్రమే ఈ సబ్సిడీ ఉపయోగపడ తుందనీ, అందువల్ల వెనుకబడిన (ప్రాంతాలలో స్థాపించే లఘు పరిశ్రమలలో (ప్రతిదానికీ కనీసం రు. 25000 ఆదాయం గ్యారంటీగా లభించే విధంగా (ప్రభుత్వం తగు (ప్రోత్సాహం యివ్వాలనీ సమాఖ్య సూచించింది.

వినియోగదారుల సహకార సంఘాలు కొన్ని అత్యవసర వస్తువుల ఉత్పత్తిని చేపట్టాలని నిర్ణయించటం లఘుపరిశ్రమల రంగాన్ని దెబ్బతీయగలదనే ఆందోళనను సమాఖ్య వ్యక్తం చేసింది.

ఈ అత్యవసర వస్తువుల ఉత్పత్తికి వినియోగదార్ల సహకార సంఘాలు లఘుపరిశ్రమల ఉత్పాదక శక్తిని వినియోగించుకోవాలనికూడా సమాఖ్య సూచించింది.

సెనిగల్ రాజధాని నగరంలో భారతీయ నాట్య (ప్రదర్శన

న్యూఢిల్లీ, డిసెంబరు 28: సెనిగల్ రాజధాని డాకార్‌లో ఈ నెల 22 వ తేదీన (ప్రపంచమైన డేనియల్ సొరానో కళా (ప్రదర్శన మందిరంలో భారతీయ జానపద నృత్య (ప్రదర్శన జరిగింది. డాకార్‌లోని భారతీయ లోక్ కళామండలి ఏర్పాటుచేసిన ఈ (ప్రదర్శనకు సెనిగల్‌లోని భారతీయ నాట్య, సంగీత కళాభిమానులు అధికసంఖ్యలో హాజరు అయ్యారు. వివిధ దేశాల దవుత్య కార్యాలయాలకు చెందిన ఉన్నతాధికారులు కూడా ఈ (ప్రదర్శన తిలకించి (ప్రశంసాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో భారత రాయబారి శ్రీ ఎస్. హెచ్. తేకాయ్ (ప్రసంగించారు.

కడపలో ఆర్థిక కార్యక్రమం అమలుపై కలెక్టరు సమీక్ష

కడప, డిసెంబరు 28 : జిల్లాస్థాయి సమీక్షా సంఘ సమావేశంలో కలెక్టరు, సంఘాధ్యక్షుడు శ్రీ పి. ఎల్. నంజివరెడ్డి జిల్లాలో 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలోని వివిధ అంశాల అమలులో సాధించిన అభివృద్ధినిగురించి సమీక్షిస్తూ, (ప్రతిటిపారి అంటే నెల్లాళ్ళ (ప్రతిం సమీక్ష జరిగినప్పటి నుండి ముఖ్యాహార వస్తువులతోసాటు అత్యవసర వస్తువులన్నిటి ధరలు తగు ముఖం పట్టినట్లు తెల్పారు. ధర నిలకడగా కాని పెరుగుతూ కాని ఉన్న వస్తువులు రెండే రెండు ఉన్నయి. అని చిల్లిపాయలు, ఎండు మిరపకాయలు.

కడప కన్జ్యూమర్ స్టోర్స్ బజారునుండి ఎండుమిరపకాయలు పెద్దమొత్తంలో తెప్పించుకున్నదని, ఈ మిరపకాయల ధర బజారులో ఇప్పుడున్న ధరకన్నా తక్కువని కలెక్టరు చెప్పారు. భారత అహారమంత్రి కె. పి. కాల్య (ప్రాంతంలోని భాజీపేట, మైదుకూరు, దువ్వూరులలో, రాయచోటి, రాజంపేట, బద్వేల్‌లలో అదనపు కొనుగోలు కేంద్రాలను (ప్రారంభిస్తుందని. అప్పుడు రైతులు ధాన్యాన్ని సరాసరి భారత ఆహార సంస్థకు అందజేయడానికి వీలుంటుందని ఆయన తెల్పారు. జిల్లాలోని మిల్లర్లు భారత ఆహార సంస్థద్వారా ధాన్య

ప్రకటన

శ్రీలక్ష్మీ ఫైనాన్స్ కార్పొరేషన్
కెనాల్ రోడ్డు, విజయవాడ-1.
ది. 26.12.75 న జరిగిన 12వ డ్రాలో ఈ క్రింది నెంబర్లు గలవారు బహుమతి పొందినారని ప్రకటించడమైనది. ఒక ప్రయోజన మొత్తం రూ.311-00.
ప్రయోజన వచ్చిన నెంబర్లు 40&435.

టెక్నికల్ ఎడ్యుకేషన్

ఆంధ్రప్రదేశ్, మద్రాసు గవర్నమెంటు వారిచే జరుపబడు ఆగ్రికల్చర్ డ్రాయింగ్ టైలరింగ్ ఎంబ్రాయిడరీ లోయర్, హయ్యర్ పరీక్షలకు 4 నెలల శిక్షణ పొందుటకై 8వ క్లాసు పాస్, ఎస్. ఎస్. సి. ఇంటర్ పాస్ లేక ఫెయిల్ అయిన విద్యార్థినీ విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ కోర్సులు పాస్ అయినవారు సుగర్, బాటన్, టోబాకో ఫ్యాక్టరీలలో ఫీల్డ్ పెర్సన్ మెస్త్రీలుగను, హైస్కూల్సు నందు టీచర్లుగను పని చేసి నెలకు రు. 310 నుండి రు.40 వరకు జీతం పొందవచ్చును. హాస్టల్ కలదు. పోస్టల్ ట్యూషన్ కలదు. ఆంధ్రప్రదేశ్ అన్ని ముఖ్యకేంద్రములందును పరీక్షా సెంటర్లు కలవు. పూర్తి వివరములు, అప్లికేషన్ కొరకు రు. 2లు ఎం.ఒ చేయవలెను.

Principal,
A. T. I., Pithapuram.

బండపాలెం దోండీ కేసు: ముద్దాయిలకు 6 ఏండ్లు జైలు

నంగారెడ్డి, డిసెంబరు 28: బండపాలెం గ్రామం కూర్చులో గత క్రిస్మస్ 24 రాత్రి సెంద్యాల నీరయ్య ఇంట్లో చొరబడి నెండి బంగారు నానుగ్రి, ఆభరణాలు దోచుకు పోయిన నేరానికి చామర చిన నుల్లయ్యకు మరో 9 మందికి ఆరేండ్లు కఠినశిక్ష విధిస్తూ లిస్టెంటు సెషన్సు జడ్జి శ్రీ బి. సుందర్‌లాల్ తీర్పు చెప్పారు. 11 వ ముద్దాయి చామర శ్రీరాములుకు ఒక కాలు విరిగినందున మానవ కారుణ్యదృష్టితో అతనికి కోర్టువారు లేచేవరకు విడి కైదు మాత్రం విధించారు.

ముద్దాయిలు ఆ రాత్రి అలా చొరబడి వీరయ్యవద్ద, అతని కుమారునివద్ద వుండిన డబ్బులను లాగివేసి ఆ ఇద్దరిని, గంగలు అనే మరొకరిని ఒక గదిలోకెట్టి బయట గొళ్లెం పెట్టి పిదప ఆ ఇంట్లో స్త్రీలవద్ద సామ్రాలు దోపిడి చేశారు. వెళ్లిపోయేముందు వారిని కూడా అదే గదిలోకి నెట్టి బయట గొళ్లెం పెట్టారు.

ఈ కేసులో 14 మంది సాక్షులు విచారించబడినారు. ఈ తాలూకాలో ఇది పెద్ద సంచలనం కలిగించింది.

ఉదారంగా శిక్షలు విధించాలన్న ప్రాసిక్యూషన్ వాదనను జడ్జి తిరస్కరించారు. అలా ఉదారంగా వ్యవహరిస్తే పొలంలో ఇండ్లు కట్టుకునివుంటున్న రైతులు శాంతియుత జీవనం సాగించజాలరని పేర్కొన్నారు.

ఎ. పి. పి. శ్రీ గోపాల కృష్ణమూర్తి ప్రభుత్వం తరపున, శ్రీ పి. మధుసూదన రావు ముద్దాయిల తరపున వాదించారు.

వీధి దీపాలక్రింద స్త్రీల విద్యాభ్యాసం

హైదరాబాద్, డిసెంబరు 28 : కడప జిల్లాలోని వేముల గ్రామంలో 25—30 సంవత్సరాల వయస్సు ఉన్న 30 మంది హరిజన స్త్రీలు (క్రైస్తవ మతం పుచ్చుకొన్న హరిజనులు) గత సంవత్సరంగా వీధి దీపం క్రింద కూర్చుని చదువును, వ్రాయును నేర్చుకొంటున్నారు. వారు ఇప్పటికే పిల్లల పుస్తకాలు చదువగలుగుతున్నారు. స్థానిక మహిళా మండలి కేవలం మహిళల కోసం వయోజన విద్యా కేంద్రం నిర్వహిస్తున్న ఫలితంగా ఈ హరిజన మహిళలకు ఈ ఉద్దేశం కలిగింది. వారికి పలకలు లేకపోయినా, అవి కొనుక్కొనే వాటి స్తోమతు కూడా లేకపోయినా విద్యాభ్యాసానికేమీ ఆటంకం కలుగలేదు. నేల మీద ఇసుకలో వ్రాస అక్షరాలు నేర్చుకున్నారు. చదవడం, వ్రాయడమే కాక వారు చిన్న చిన్న లెక్కలు చెయ్యడం కూడా నేర్చుకున్నారు.

ఈ కేంద్రంలో ప్రారంభ దశలో పదవీ విరమణ చేసిన ఒక ఉపాధ్యాయుడు తరిగిపోలు నిర్వహించి, వయోజన విద్యావ్యాప్తికై మహిళా మండలి చేస్తున్న కృషికి దర్పణం పట్టాడు. ఇప్పుడీ కార్యభారం ఆయన కుమార్తె, 18 సంవత్సరాల పిన్న వయస్కురాలు కుమారి ప్రభావతి నిర్వహిస్తున్నది.

తులసీదాసు, నానాదాసు కుర్రేషీలకు ఏ. ఐ. సి. సి. సభ్యత్వం

న్యూఢిల్లీ, డిసెంబరు 28 : మజ్జిగుల్లసీదాసు, మంగళగిరి నానాదాసు, అహమ్మదుల్లా కురేషీలను ఏ. ఐ. సి. సభ్యులుగా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేవకాంత బారువా నియమించారు.

చండీఘడ్ కాంగ్రెస్ సమావేశాలకు హాజరు కావలసిందని వారిని ఆయన కోరారు.

జ్యోతిషము

12 నెలల జాతకము, ముఖ్యమైన 3 (వత్సరాలకు దమూధానములు, మావంశపారంపరాగావున్న కేరళ జ్యోతిశాస్త్రరీత్యా, విద్య, వుద్యోగము, వ్యాపారము, వ్యవహారములు, స్త్రీసుఖము, లాటరీ వగైరా విషయములు వ్రాసిరు. 2—75 కు, వి.పి. చేయబడును. పండుపేరు, సుమారు వయసు కార్డు వ్రాసేటప్పుడు, పూర్తిపేరు, అడ్రసు వ్రాయండి. ఎం. శరీన్, జ్యోతిష్య పండితులు, పొత్తూరువారితోట, గుంటూరు—1. (ఎ.పి)

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయము
పశువులపరిశోధనక్షేత్రము, పలమనేరు, చిత్తూరు జిల్లా
వేలం నోటీసు

పశువుల పరిశోధన క్షేత్రమునకు చెందిన 1959 మోడలు టిప్పర్ స్కూటరు (లాంబ్రెట్టా) 12.1.76వ తేదీన 3 గంటలకు బహిరంగముగా ఆఫీసు ఆవరణలో వేలము చేయబడును. కొనదలచినవారు పరిశోధన క్షేత్రము పనిచేయుకాలములో వచ్చి పైవాహనమును తనిఖీచేసికొనవచ్చును.

వేలములో పాల్గొనదలచినవారు ఆ రోజు రు.500 (అక్షరాల ఐదు వందలుమాత్రం) ధరావత్తు చెల్లించి వేలములో పాల్గొనవలయును. వేలము నిలుపుటకును, రద్దుచేయుటకును, వాయిదా వేయుటకును పూర్తి హక్కులు కమిటీవారికి కలవు. ఇతర నిబంధనలు వేలులో ఈ క్రింది నంతకముదారివద్ద నుండి కనుగొనవచ్చును.

(సం) ఇ. క్రిష్ణమాచార్యులు,
సైంటిస్టు

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు 24—న ఇమ్మంలో తిరుపతి దేవస్థానం కల్యాణ మండపానికి శంకుస్థాపన చేశారు. దేవాదాయశాఖ మంత్రి శ్రీ సూర్యనారాయణరాజు, శ్రీ సి. అన్నారావు ప్రభృతులను చిత్రంలో చూడవచ్చు.

112 మంది ప్రభుత్వ అధికార్లపై సి. బి. ఐ. బహిరంగ దర్యాప్తు

న్యూఢిల్లీ, డిసెంబరు 28 : అవినీతి, లంచగొండితనం ఆరోపణలు వున్న 64 మంది గెజెటెడ్ అధికారులు మరో 48 మంది ప్రభుత్వోద్యోగుల ప్రవర్తనపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సి. బి. ఐ.) బహిరంగ దర్యాప్తు జరుపుతున్నది.

వీరిపై 1975 నవంబరులో కేసులు నమోదు అయినాయి.

ఆరోపణలు వున్న గెజెటెడ్ అధికారులలో ఆరుగురు రక్షణమంత్రిత్వ శాఖకు, అయిదుగురు ఆర్థికశాఖకు, ముగ్గురు రైల్వేకు, మరో ముగ్గురు తంతిలిపాలా శాఖకు, 32 మంది ప్రభుత్వ సంస్థలకు, 15 మంది ఇతర శాఖలకు, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందినవారు.

నవంబరులో సి. బి. ఐ. 35 కేసులను పట్టుకుని 32 మంది ప్రభుత్వోద్యోగులపై 57 మంది ప్రైవేట్ వ్యక్తులపైన కేసు పెట్టింది.

ఎస్. సి. సి. కర్నూలు జిల్లాకు చెందిన ఒక రెస్టోరెంట్ కాంట్రాక్టరుకు చెందిన మరో కాంట్రాక్టర్ పైన కూడా కేసులు వున్నాయి. ప్రభుత్వ నిధులు స్వాధీనపరచుకోనందుకు, మోసం ద్వారా ఫర్నిచర్ అద్దెకు వసూలు చేసినందుకు వీరిద్దరి కేసులు పెట్టినట్టు ఒక పత్రికా ప్రకటన తెలిపింది.

వేములవాడలో శ్రీ వఝులచంద్రయ్య శాస్త్రికి సన్మానం

వేములవాడ, డిసెంబర్ 28:

సంస్కృత ప్రముఖపండితులు శ్రీ వఝుల చంద్రయ్యశాస్త్రికి వారిశిష్యబృందం తరపున గత 24 వ తేదీనాడు సన్మానం జరిగింది. ఈ సన్మానసభకు స్థానిక దేవస్థానం ట్రస్టు బోర్డు అధ్యక్షులు శ్రీ సి. హెచ్. వెంకటేశ్వర రావుగారు అధ్యక్షత వహించారు. దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ రాజకరన్‌గారు శ్రీ శాస్త్రిని జరీశాలువాతో సన్మాన సంఘం తరపున సన్మానించారు. స్థానిక సంస్కృత కళాశాల లెక్చరర్ శ్రీ నందగిరి అనంతరాజశర్మ సన్మానపత్రం చదివారు. ఆంధ్ర ప్రాచ్య— కళాశాల— హైదరాబాద్, ప్రిన్సిపాల్ శ్రీ శివునూరి విశ్వనాథశర్మ స్థానిక దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యులు శ్రీ కురిక్యాల శ్రీనివాసరావు ముఖ్యాతిథులుగా విచ్చేశారు.

ఆ తరువాత శ్రీ చంద్రయ్యశాస్త్రి గుణగణాలపై జరిగిన కవిసమ్మేళనంలో శ్రీయుతులు విశ్వనాథశర్మ, కె. నరసింహాచార్యులు, ఎన్. ఆనంతరాజశర్మ, టి. శ్రీహరిశర్మ, వి. లక్ష్మణాచార్యులు, ఎన్. హరిప్రసాద్, కె. శ్రీధరాచార్యులు ఎన్. వేణుగోపాలాచార్యులు వి. మోహన్, కె. బాలకిషన్ మున్నగువారు పాల్గొన్నారు. శ్రీ వి. సాంబశివశర్మ, కె. రాజశర్మ మామిడిపల్లి సాంబకవి ప్రసంగించారు.

స్థానిక సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. అచ్యుతశర్మ వందన సమర్పణచేశారు. వేదపండితులు శ్రీ గోవన్నగారి హరయ్య, మామిడిపల్లి సాంబయ్య, ఈశ్వరగారి కిష్టయ్య ఘనాపాటిగారల శాంతిపాటముతో సభముగిసింది.

శ్రీ రాఘవేంద్ర గైడ్స్
3వ త. 2-50, 4వ. త. 3-50, 5వ త. 4-00
శ్రీ రాఘవేంద్ర పాఠకులు: 1వ త. 0-85, 2వ త. 1-00 6-7-8-9-10 త. లకు, ఇంటర్మీడియట్‌కు అన్ని సబ్జక్టులకు గైడ్స్ ఇంటర్ పాకెట్‌గైడ్స్, 10వ త.. మినీ పాకెట్ గైడ్స్ ఏలీ చెస్టు పేపర్స్ 7వ త. తరువాతి చెస్టు పేపర్సు (రివైజ్డ్ మోడల్స్) అన్ని సబ్జక్టులకు శ్రీ రాఘవేంద్ర మీడియం డిక్షనరీ ఇంగ్లీషు-ఇంగ్లీషు-తెలుగు రు. 20-00. బి.సి., బి.కాం., బి.ఎస్.సి., తెలుగు మీడియం గైడ్స్ కలవు.
3వ. తరగతియూనిఫాం క్లాత్ 4.00, 4వ తరగతియూనిఫాం అండ్ టెస్ట్ క్లాత్సు:10.00, 5వ తరగతియూనిఫాం క్లాత్ అండ్ టెస్ట్ క్లాత్ తెలుగు 3-50, సోషల్ 3-50 సైన్సు 3-00 ఇయర్ బార్ క్లాత్ మంత్ బార్ క్లాత్సు: 1-2-3-4--5-6-7 తరగతులకు
SHOP: 76052 RES: 76617
శ్రీ రాఘవేంద్ర పబ్లిషింగ్ హౌస్
మెయిన్ బజార్, విజయవాడ-1

ఆదిలాబాదు తపాల సిబ్బంది కార్యవర్గం

ఆదిలాబాదు, డిసెంబరు 27: ఆదిలాబాదు తపాల సిబ్బంది సంఘ కార్యవర్గం ఎన్నికలు జరిగినవి. నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: ఎస్. భూమన్న, ఉపాధ్యక్షులు: మహమూద్ ఇషాకుద్దీన్, కె. లచ్చిమయ్య, కార్యదర్శి: ఎల్. పోషెట్టి, సహాయ కార్యదర్శులు: గంగారెడ్డి, రాజన్న, అర్బన్ డివిజనల్ కార్యదర్శి: కె. నరోత్తమ్, కోశాధికారి: అజాముద్దీన్, సహాయ కోశాధికారి: టి. శాంతి, ఆడిటర్: ఎం. ఎ. గఫార్.

ఫాస్వెల్
కీటకనాశని, సస్యసంరక్షకం, రైతులకు సౌభాగ్యం



ఉల్లికోడు, తెల్లకంటి, నుడి తెగులు, పచ్చ పురుగు మరియు అగ్గి తెగులును అదుపు చేయుటకు బూజావాళక తత్వగల ఏకైకమైన క్రిమినాశని
వెట్ ఫ్రూ ఫాస్వెల్ పైరు పచ్చదనాన్ని అధికం చేసి, ఎక్కువ వంట దిగుబడులు నిస్తుంది.
ఇతర వెట్ ఫ్రూ పదార్థాలలో మలాథియాన్, క్లోపాన్, పోరేట్, ఎండ్రిన్, డిడిటి, ఫెనిట్రితియాన్, డాయ్ మెథోయేట్, కార్బారిల్, ఎండోసల్ఫాన్ పార్ములేషన్లు మెర్క్యురీ కాంపౌండ్లు వగైరా గలవు. పెస్టిసైడ్స్ ఇండియా, పో. బాక్స్ నం. 20, ఉదయపూర్ (రాజస్థాన్)కు వివరాలకు వ్రాయండి.

వివరములకు సంప్రదించండి లేక వ్రాయండి.
పెస్టిసైడ్స్ ఇండియా,
హెడ్ ఆఫీసు: పోస్టు బాక్స్ నం. 20,
ఉదయపూర్, (రాజస్థాన్)

ప్రాంతీయ డిపో: పెస్టిసైడ్స్ ఇండియా, సి/35, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సనత్‌నగర్, హైదరాబాద్. ఫోన్: 39217
ఆంధ్రప్రదేశ్‌లో సోల్ డిస్ట్రిబ్యూటర్లు: మేసర్స్ ఆకి కృష్ణయ్య & కో. (నూ వరం) కందులవారి స్ట్రీట్, విజయవాడ 520 001. గ్రాములు: 'వెల్‌కం' ఫోనులు: 61432—73709

శాఖలు: ఆగ్రా, న్యూఢిల్లీ, అహమ్మదాబాద్, శ్రీగంగానగర్, పూనా, హైదరాబాద్ మరియు కోచిన్.

Adroit-301 TEL

మీరు చిరునవ్వుతో కానగలిగే ధరలుగల
పద్మ ఆభరణములు
ధరించండి!
సుధగోల్డు కవరింగ్ ఇండస్ట్రీస్ REGD.
P.B. నెం 60. మచిలీపట్నం-1

ఆశ్వాల్ సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్
(మద్రాసు) యూనిట్
(ప్రా. ఆశ్వాల్ వుల్లన్ మిల్స్ లిమిటెడ్, లూధియానా)
నెం. 17. కార్కాన్ బేసిన్ రోడ్, మద్రాసు—600021
టెలిఫోన్. 39426 (3 లైన్లు) Telex. M S 7466
షెల్లర్ పని తవుడు సరఫరా చేయగల భారీ మరియు మధ్య తరహా రైసు మిల్లర్ల నుండి కోటేషన్లు కోరబడుచున్నవి. క్రమమైన సరఫరా, సహేతుకమైన ధర, సముచిత నాణ్యత అవసరము.

నమ్మకమైన పనితనానికి
సుబిక్షమైన పంటలకు
షా వాలెస్ SHAW WALLACE
డీసెల్ ఇంజనులు



4, 8, 10 మరియు 12, 16 హెచ్.పి. డబుల్ సిలిండర్ ఇంజనులు లభిస్తాయి.
షావాలెస్ వారి 5 హెచ్.పి. హై స్పీడు డీసెల్ ఇంజన్ పంపింగ్ సెట్ మరియు ఎలక్ట్రిక్ మోటారు పంపింగ్ సెట్ కూడా లభిస్తాయి.
నమ్మకమైన తరువాత నైపుణ్యమైన సేవా సౌకర్యము సిద్ధంగావున్న విడిభాగాలు కూడా లభిస్తాయి.
వాయిదాల పద్ధతిని కొనుక్కోదానికి పెట్టుబడులనిచ్చే సంస్థలు, కమర్షియల్ బ్యాంకులు వారిచే ఆమోదింపబడినవి.
వివరాలకు వ్రాయండి:
షా వాలెస్ & కంపెనీ లిమిటెడ్
ఇంజనీరింగ్ డివిజన్,
3, లింగిచెట్టి స్ట్రీట్, మద్రాసు-600 001.
ఏజంట్లు లేనిచోట డీలర్లు కావలెను
OBM 3445 TG

★ ఆంధ్ర ట్రేడింగ్ కంపెనీ, ట్రంక్ రోడ్, ఒంగోలు ★ జనరల్ ఏజన్సీస్, మదనపల్లి ★ టి. లక్ష్మీ నరసింహులు చెట్టి, నెల్లూరు రోడ్. శ్రీకాళహస్తి ★ సుందరరాజులు & కో, గాంధినగర్, నెల్లూరు ★ అల్లూరి వెంకటపతి రాజు & కో, భీమవరం ★ పరమేష్ ఎలక్ట్రికల్స్, సెవన్ రోడ్స్, కడప ★ చక్రవర్తి ఇంజనీరింగ్ కంపెనీ, 8-81, కోర్టువీధి, అనంతపూరు-1 ★ ఆవుల వెంకయ్య, తూర్పు వీధి, వెంకటగిరి ★ శ్రీనివాస ఏజన్సీస్, 3/4, మరియప్ప నాయుడు ఎస్. జి. పార్కు రోడ్ క్రాస్, బెంగుళూరు-2

భారతదేశంలో నిర్మించబడింది
ప్రపంచమంతటికోసం మరియు మీ కోసం.



ప్రిన్స్
డీలక్స్ 4
భారతదేశపు అత్యధికంగా అమ్ముడుపోయే చక్కని ఎగుమతి మోడల్
ఫిలిప్స్
ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్
CMPR-346 102 TE
డీలర్లు: చంద్రమోహన్ అండ్ కంపెనీ, సెవెన్ రోడ్ జంక్షన్, కడప. మునగా ఏజెన్సీస్, 21/157-ఎ ఎస్ ఎఫ్. సాహెబ్ వీధి, కడప. వాణి ఏజెన్సీస్, శివాలయం వీధి, ప్రొద్దుటూరు. అరుణ రేడియో అండ్ ఎలెక్ట్రికల్ స్టోర్స్, మెయిన్ బజార్, పులివెందల. కుంజేటి ఎలెక్ట్రికల్ అండ్ జనరల్ (ట్రేడర్స్), కదిరి.

కలకాలం మన్నికగల
కుట్టుమిషను కావాలంటే
అత్యుత్తమమయినది కొనండి



మీరు ఎన్నిక చేసేది ఉషా. మీరు ఉషా టైలర్ సూపర్ డిలక్స్ కొనండి. కీలకమయిన 6 పోతఉక్కు విడిభాగాలున్న ఏకైక మిషను.
ఉషా కుట్టు మిషను—బ్రిటన్, అమెరికా, జర్మనీలతో సహా 50 కి పైగా దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. మీరు ఉషా కొంటే మీకు అత్యుత్తమమయిన మిషను లభించినట్టే.

ఉషా
త్వరపడండి! రు॥ అవకాశం కొంతకాలం మాత్రమే,
ఇండియాలో అతి ఎక్కువగా విక్రయించబడుతున్న కుట్టు మిషను

రు. 70/- వరకు ప్రత్యేక డిస్కౌంటు
మీకు అతిదగ్గరలోని ఉషా డీలర్‌ను కలుసుకోండి
మా వద్దగల అనేక తరహాల మిషన్లలో మీరు పెట్టగల ఖర్చుకూ, మీ పనికితగినది, సరయిన కుట్టు మిషను ఎన్నిక చేయడంలో ఆయన తోడ్పడుతారు. కుట్టు మిషను పనిని ఉచితంగా ప్రదర్శిస్తారు.
మీరు ఎక్కడున్నా మీ కుట్టు మిషనుకు సర్వీసింగ్ చేసేందుకు దేశవ్యాప్తంగా ఉషా డీలర్లున్నారని గుర్తుంచుకోండి.
తేలిక వాయిదాలపై కొనండి - డిస్కౌంట్ కూడా పొందండి
UCLKA-US-15 Tel.
కొనిన నమూనా మీద తగ్గింపు ఆధారపడుతుంది.

అడుగడుగునా 'జ లు బు' రావటం-2

గత వారం పై విషయం గురించి కొంత వరకు మాత్రమే వ్రాయగలిగాను. స్వభావం వల్ల పూర్తిగా ఒక రోగాన్ని గురించి అన్ని విధాలా వ్రాద్దామనిలుకొన్నా వ్రాయాల్సింది చెప్పాలనుకొన్నవి (వ్రాయాలనుకొన్నవి) అన్నీ వరసగా చేరిపోతూ ఉండటం, అంగ్లంలో ఒక పదంలో పోయే దానికి, సందర్భ, పాఠకులకంటి లకీ అర్థమయ్యేలా మన సూర్యప్రకాశరావు వ్రాయటానికి ఒక్కొక్క సమయంలో నాలుగయిదు వాక్యాలు వ్రాయవలసి రావటం అనే రెండూ అనుకొన్నట్టుగా నన్ను ఒకవారంలోనే ముగించేయలేకుండటాన్ని మిమ్మల్ని క్షమించమని, వోపికగా వారం వారం నాకు రాయటాన్ని విషయాలు ఏవైనా ఉ వ్యాసాలో ఉంటే వాటిని తెలుసుకొని, వాస్తవ జీవితంలో అవరించి, ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవలసిందని నా విన్నపం !

ఈ 'జలుబు' పదే పదే రావటానికి కారకమైన రోగనిర్ధారణచేయటం ఎలా?

సాధారణంగా, గతవారంలోనే వ్రాసినట్లుగా ప్రతిమానవునికీ వచ్చే నిజమైన జలుబు ఇలా పదేపదే కాలానుసారంగానగాని, లేక కాల నియమమేదీ లేకుండా, కొన్ని ప్రత్యేక కారణాల వల్ల, ఏ సమయంలోనైనా సంవత్సరం పొడుగునా ఉండే "జలుబు"కీ ముఖ్య వ్యత్యాసం చెప్పాలనుగా ! (మామూలు జలుబు—"కైరన్" అనబడే అతి సూక్ష్మ క్రిములు ప్రభావంవల్ల ఏర్పడటం—ఒక ప్రత్యేకత అని)

కాలానుసారంగా ముక్కు కారినట్టి కారినట్లే ఉండటాన్ని రోగనిర్ధారణ చేయటం ఇంత వరకూ తెలియ జేసిన విషయాందర్భాన్ని లోగి చెప్పేదాన్ని వోపిగ్గా వింటేనే తెలిసిపోతుందిగా !

కాని రెండవదయిన, సుదీర్ఘంగా కొందరికి ఉండే ముక్కు కారటాన్ని అది దశలో ఉండే మామూలు జలుబు లక్షణాల నుంచి వేరుచేసి కనుగొనటం కొంత కష్టమనే చెప్పాలి. వీటిమధ్య ఒక ముఖ్య వ్యత్యాసమేమిటంటే పై లక్షణాలు (రోగం) ఉన్న వారికి, ఈ ముక్కు కారటం, అకస్మాత్తుగా ప్రారంభమయి, 3, 4 రోజులలో తనంతట తానే తగ్గిపోతుంది. అలాగే ముక్కులో నుంచి కారే ద్రవం కూడా ఈ రోగం ఉన్నన్ని రోజులూ, మార్పు చెందక నీళ్ల మాదిరిగానే ఉంటుంది

కాని "వైరన్"వల్ల ఏర్పడే "కామన్‌కోల్డ్" అనే రోగంలో ఇంకా ఎక్కువ రోజులు ఉండటం, చివరి దశలో, ముక్కులో నుంచి వచ్చే ద్రవం— "ముక్కు చీమిడి"గా మారడం, ఈ రకం జలుబు ప్రారంభం రోజు మొదటనే గొంతులో మంట, సెడివడ్డ, ముక్కులో ఒక సారిగా లేక మూర్ఛగా అనిపించటం, ఈ రోగ ప్రత్యేకత.

కాలానుసారంగా వస్తున్న ముక్కు, కారటాన్ని కనుగొనటానికి రోగి శరీరానికి 'కుదని' పాటిని చర్మంపై చిన్న మాదిద్వారానిక్కించి పరిశీలిస్తే, ఆ ప్రదేశంలో పెద్దగా వాపు, లేక ఉబ్బర్కుగాని నిర్ధరణం. చర్మం ఎర్రగా కంది పోవటం మన దెంటనే తెలిసిపోతుంది.

పరే పై మార్గాం ద్వారా రోగ నిర్ధారణ జరిగింది. ముందు జరగవలసిందేమిటి ?

ఈ ముక్కు కారటానికి నివారణోపాయాలేమిటి?

ముందుగానే తెలుసుకోవలసిన ముఖ్య విషయం ఏమిటంటే— ఈ రోగాలు రెండూ ఎందువలన ఏర్పడతాయో నిర్ధారణగా రావడం కాబట్టి, వీటికై ప్రత్యేకంగా ఏమందూ కనుగొనబడలేదు, అంగ వైద్య శాస్త్రంలోని గాకుండా ఇతర వైద్య విధానాలు — అంటే మన దేశపు "ఆయుర్వేద" "యునానీ" "సిద్ధ"— వైద్య విధానాలలో కూడా ఈ రోగాన్ని సమూలంగా తొలగించే చికిత్సం ప్రస్తుతం నేల పడటం తేటపిలే.

అత్యాధిక మందులనుపయోగించటానికి సూత్రం మందులు వాడటం ఇలా చేయటంవల్ల మామూలు కన్నా ఎక్కువగా ఈ రోగలక్షణాలవల్ల లోగికి కలిగే 'ఇబ్బంది' నుంచి మాత్రం తొలగించి వస్తుంది, లేక రోగిని దీనిపై ఏర్పడే "బాధ"నుంచి తగ్గించటానికి సాధ్యమవుతుంది.

ఉపశమన విధానాలు

(1) యాంటి హిస్టమిన్ మాత్రలు — ఉదాహరణకు పిరిటాన్, అవిల్ మొదలయినవి 5 మిలీ గ్రాముల మాత్రలు పూటకి ఒకటిగా ప్రతిరోజూ మూడు పూటలు, మూడు రోజుల పాటు వాడటం మంచిది. దీనివల్ల త్వరితంగా రోగలక్షణాలు మటుమాయమవుతాయి. వీటివల్ల గిలో తాత్కాలికంగా బద్ధకం, తల "దుమ్ముగా" ఉటం అనేవి జరుగుటం సర్వ సాధారణ అవ అడ్డతాలు. వీటివల్ల ప్రమాదం ఏ మాత్రమూ లేదు.

2) ముక్కులో పీల్చే, లేక ముక్కులో పీల్చబడిన నిరంగా తయారు చేయబడిన 1శాతం ఎఫెడ్రిన్ హైడ్రోక్లోరైడ్ అనే మందులో మూడు నాలుగు వాడటంవల్ల, మెదడుకంటే దాన్నాలకి చేరుకుంటం కలుగుతుంది.

(3 హైడ్రోకార్టిసోన్ లేక ప్రెడ్నిసిలోన్ అనే మందులు కలిగిన ద్రవాన్ని ముక్కులో వెయ్యటం (స్ప్రేయర్ ద్వారా) ప్రత్యేక పద్ధతి ద్వారా ముక్కులో రోజుకి 3 సార్లు, వరుసగా 3 రోజులు చేయటం వల్ల రోగ సమస్యలన్నిటి 2, 3 రోజులు తగ్గించవచ్చు.

ఈ రోగం మళ్లీ రాకుండా చేయటం వీలవుతుందా?

నిర్ధారణగా తెలానా వస్తువు లేక పదార్థం ద్వారా ఈ జలుబు ఏర్పడుతుందని రాస్తే, వాటిజోలికి పోకపోవటంవల్ల రోగం మళ్లీ వచ్చు అవకాశం ఎందుకు ఉంటుంది ?

గనవారలలో విపరీతమే ఈ రోగ కారణాలు ఎంచి దూరంగా ఉంటే వాటిని వాడక పోవడమా లేక వాటి ప్రభావం తమమీద పడకుండా చూసుకోవటంవల్ల, ఈ రోగాన్ని మళ్లీ రాకుండా చూసుకోవచ్చును.

నిజం చెప్పాలంటే ఇన్నీ పూర్తికే వ్రాయటానికీ, చదవటానికీ మాత్రమేగాని వాస్తవ జీవితంలో, అసలు కారణమే రావిరుని అయిన మనుష్యుడిలో రోగి తనంతగా తాను కారణం రెండుకొని వాటిదుంచి తప్ప తాను కాపాడుకోవటాన్ని ఆశించటం ఎంత లేరికో, జరిగే చేనా ! అని వాటిని నివారించటం మీకే వదిలి వెయటం ఉత్తమం !

—డాక్టర్ కె. వెంకటేశ్వరరావు.

పాకిస్తాన్ అధ్యక్షుని డిక్రీ

ఇస్లామాబాద్, డిశంబరు 28: రద్దు చేయబడిన రాజకీయపక్షంలో పదవులున్నవారు, పాకిస్తానీ ఫెడరల్ పార్లమెంటులోగాని లేక రాష్ట్ర శాసన సభలలోగాని పాల్గొనకుండా నిషేధిస్తూ పాకిస్తాన్ అధ్యక్షుడు ఒక డిక్రీ జారీచేశారు.

ప్రతిపక్షమైన జాతీయ అవామీ పార్టీ సభ్యులను తొలగించే ఉద్దేశ్యంతో ఈ డిక్రీ జారీచేయబడినట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

గంటల పంచాంగం

శ్రీ రాక్షస సం. మార్గశిర బహుళ ద్వాదశి 1975 డిసెంబరు 29 సోమవారం బహుళ ద్వాదశి రా. 11.49, విశాఖ ప. 3.58, వర్జ్యం రా. 7.49ం9.21కు. 1975 డిసెంబరు 30 మంగళవారం బహుళ త్రయోదశి రా. 10.18, అనూరాధ, ప. 3.02, వర్జ్యం రా. 8.28ం 10.01కు.

బియ్యం, పప్పుల ధరలో తేజీ: వేరుశనగ నూనె మాంద్యం

హైదరాబాదు, డిశంబరు 27: ఈ నెల 26 వ తేదీతో అంతమైన వారంలో మార్కెట్ ధరలు యీ విధంగా వున్నాయి:

ధాన్యము, బియ్యము— వరంగల్, బాడేపల్లి విపణులలో మొదటిరకం కిచిడీ ధాన్యం ధరలు క్వింటాల్ రు. 96, సాంబా రు. 94 వద్ద నిలకడగా వున్నాయి. అయితే మొదటి రకం ముసురులాధాన్యంధర నిజామాబాద్‌లో రు. 93—60 నుంచి రు. 95—60 కి పెరిగింది. వరంగల్‌లో రెండవరకం అక్కుర్కు ధాన్యం రు. 83 నుంచి రు. 81—50 కి తగ్గింది. ఇదేరకం ధాన్యం నిజామాబాద్‌లో రు. 84—05 నుంచి రు. 85—15 కు పెరిగింది. అదే ధాన్యం వరంగల్‌లో రు. 90 నుంచి రు. 91 కి, బాడేపల్లిలో రు. 91.75 నుంచి రు. 93 కు పుంజుకుంది. అదేధాన్యం నిజామాబాద్‌లో రు. 91—75 వద్ద నిలబడి వుంది. హైదరాబాద్‌లో మొదటిరకం కిచిడీ బియ్యం రు. 235 నుంచి రు. 243 కు, రెండవరకం కిచిడీ రు. 230 నుంచి రూ. 235 కు. మొదటిరకం మసూరీ రు. 225 నుంచి రు. 230 కి, రెండవ రకం మసూరీ రు. 215 నుంచి రు. 225 కి పెరిగాయి.

జొన్న— తెల్లజొన్నల ధర హైదరాబాద్‌లో క్వింటాల్ రు. 160 నుంచి రు. 168 కి, వరంగల్‌లో రు. 95 నుంచి రు. 110 కి పుంజుకున్నాయి. నిజామాబాద్‌లో రు. 150 వద్ద నిలద్రొక్కుకొని వుంది. భోన్‌గిర్‌లో మాత్రం యీ ధర రు. 99—60 నుంచి రు. 95 కి దిగింది.

పచ్చజొన్న ధర హైదరాబాద్‌లో రు. 138 దగ్గర నిలకడగా వుంది. వరంగల్‌లో యిది రు. 96 నుంచి రు. 90 కి పడిపోయింది. భోన్‌గిర్‌లో యీ పచ్చజొన్న రు. 94—40 నుంచి రు. 97—70 కి పెరిగింది. హైదరాబాద్‌లో చన్‌టీజొన్న ధర రు. 125 వద్ద స్థిరంగా వుంది.

సజ్జ:— సజ్జ ధర హైదరాబాద్‌లో రు. 90 నుంచి రు. 100 కు, వరంగల్‌లో రు. 72 నుంచి 75 కు, భోన్‌గిరీలో రూ. 83—50 నుంచి రు. 86—80 కి పెరిగాయి.

గోధుమ:— హైదరాబాద్‌లో బన్సీ గోధుమ ధర క్వింటాల్ రు. 190 నుంచి రు. 212 కు పెరిగింది. సర్బతీ గోధుమ మాత్రం రు. 210 నుంచి రు. 200 కి తగ్గింది.

పప్పుధాన్యాలు— కందులు: హైదరాబాద్‌లో రు. 150 నుంచి రు. 155 కు, వరంగల్‌లో రు. 149—11 నుంచి రు. 159 కి, నిజామాబాద్‌లో రు. 148.50 నుంచి రు. 157—70 కి, ఖమ్మంలో రు. 132 నుంచి రు. 140—30 కి పుంజుకున్నాయి. భోన్‌గిరీలో మాత్రం రు. 142 నుంచి రు. 137—80 కి తగ్గింది.

మినుములు:— హైదరాబాదులో మినుముల ధర క్వింటాల్ రు. 170 నుంచి రు. 168 కి స్వల్పంగా తగ్గింది.

పెసలు:— హైదరాబాద్‌లో పెసల ధర క్వింటాల్ రు. 160 నుంచి రు. 155 కు తగ్గిపోయింది. అయితే వరంగల్‌లో రు. 120 నుంచి రు. 130 కి, నిజామాబాద్‌లో రు. 130 నుంచి రు. 131—25 కు, భోన్‌గిర్‌లో రు. 117—10 నుంచి రు. 121—80 కి, ఖమ్మంలో రు. 120 నుంచి రు. 135 కు పుంజుకున్నాయి.

సెనగలు:— హైదరాబాదులో సెనగల ధర క్వింటాల్ రు. 210 నుంచి రు. 121కు పెరగగా, వరంగల్‌లో రు. 207 నుంచి రు. 205 కు, నిజామాబాద్‌లో రు. 207—50 నుంచి రు. 200 కు తగ్గింది.

హైదరాబాద్‌లో నూనె గింజలు— వేరుశనగ కాయలు క్వింటాల్ రు. 185 నుంచి రు. 190 కి పెరిగింది. అయితే యీ ధరలు వరంగల్‌లో రు. 173 నుంచి రు. 163 కి, బాడేపల్లిలో రు. 167 నుంచి రు. 158 కి, ఖమ్మంలో రు. 170 నుంచి రు. 157 కు పడిపోయాయి.

ఆముదాలు: ఆముదాల ధర హైదరాబాద్‌లో క్వింటాల్ రు. 161, వరంగల్‌లో రు. 152, భోన్‌గిర్‌లో రు. 159—10, బాడేపల్లిలో రు. 153.60 వద్ద నిలకడగా వుంది.

నువ్వులు:— హైదరాబాద్‌లో తెల్ల నువ్వులు క్వింటాల్ రు. 390 నుంచి రు. 418 కి, వరంగల్‌లో రు. 376 నుంచి రు. 400 కు పుంజుకున్నాయి. భోన్‌గిర్‌లో మాత్రం యీ ధర రు. 311—50 వద్ద నిలకడగా వుంది.

ఇతర సరుకులు— ఎండుమిర్చి: హైదరాబాద్‌లో ఎండుమిర్చి ధర క్వింటాల్ రు. 1200 వద్ద నిలకడగా వుంది. వరంగల్‌లో యీ ధర రు. 1350 నుంచి రు. 1050 కి పడిపోయింది. బెడ్గి నిజామాబాద్‌లో రు. 1024 నుంచి రు. 1325 కు, ఖమ్మంలో రు. 1012 నుంచి రు. 1227 కు పుంజుకుంది.

పసుపుకొమ్ముల ధర హైదరాబాద్‌లో క్వింటాల్ రు. 255 నుంచి రు. 265 కు పెరిగింది. నిజామాబాద్‌లో మాత్రం రు. 235 నుంచి ఆమాంతం రు. 199 కి పడిపోయింది.

ఉల్లిగడ్డలు:— నిజామాబాద్‌లో ఉల్లిగడ్డలు క్వింటాల్ రు. 141—25 నుంచి రు. 179 కి పెరిగింది. హైదరాబాద్‌లో రు. 200 నుంచి రు. 175 కు దిగింది.

ధనియాలు:— హైదరాబాద్‌లో ధనియాల ధర క్వింటాల్ రు. 480 నుంచి రు. 485 కు, వరంగల్‌లో రు. 425నుంచి రు. 470 కి పెరిగింది.

చింతపండు:— హైదరాబాద్‌లో చింతపండు ధర క్వింటాల్ రు. 200 నుంచి రు. 180 కి తగ్గిపోయింది.

బెల్లం:— హైదరాబాద్‌లో మొదటి రకం బెల్లం ధర క్వింటాల్ రు. 178 నుంచి రు. 175 కు, రెండవరకం రు. 160 నుంచి రు. 155 కి, మూడవరకం రు. 155 నుంచి రు. 150 కి, నిజామాబాద్‌లో యివి వరుసగా రు. 149 నుంచి రు. 133—75 కు, రు. 142 నుంచి రు. 130—25 కు, రు. 128—25 నుంచి రు. 125 కు తగ్గిపోయాయి.

నూనెలు:— హైదరాబాద్‌లో వేరుశనగ నూనె క్వింటాల్ రు. 580 నుంచి రు. 555 కు తగ్గింది. ఆముదం:— రు. 362—50 నుంచి రు. 365 కు, నువ్వుల నూనె రు. 760 నుంచి రు. 800 కు పెరిగింది.

తమలపాకులు:— హైదరాబాద్‌లో ఉత్తరం సిడ్‌తమలపాకుల ధరలు 2000 కట్టకు రు. 14 నుంచి రు. 13 కు, చెన్నూర్ ఆకులు 3,000 కట్టకు రు. 17 నుంచి 16 కు తగ్గిపోయాయి.

నిండు:— హైదరాబాద్ జాంబాలో నిండు ఒక్కటి నిండు రు. 12 నుంచి రు. 14 కు పంత్రాలు నిండు రు. 26 నుంచి రు. 28 కి పెరిగాయి. ముసంబి నిండు రు. 22 వద్ద, సపోటా నిండు రు. 12 వద్ద నిలబడ్డాయి. రాయల్ సిమ్లా ఆపిల్ నిండు నిండు రు. 70 నుంచి 65 కు తగ్గాయి.

లేఖలు

దోమపిల్లలని తినే చేపలు

ఆర్యా, నేను సుమారు 40 సంవత్సరాలకు ముందు విశాఖపట్నంలో మెడిసిన్ చదువుకొనేటప్పుడు మా హాయిజిన్ ప్రొఫెసర్ శ్రీ సాంతి దక్షిణామూర్తిగారు మలేరియాని వ్యాపింపజేసే దోమలని చంపగలిగిన చేపలని గురించి చెప్పారు. విశాఖ ఆరోగ్య శాఖవారు సూతులు కలం ఇళ్లకి వెళ్లి ఈ చేపలని వాటిలో వెయ్యటం నాకు గుర్తు.

సాధారణంగా చేపలు దోమ పిల్లలనే బాగా తింటాయి. చేపలని సరదా కోసం పెంచేవారు వీటిని ఆహారంగా వేస్తూ ఉంటారు. గింబూజియా చేపలని మురికి గుంటలలో వేస్తే మలేరియా బెడద తగ్గుతుంది. చేపలని పెంచేవారు ఈ పనికి పూనుకుంటే మన "పాపి" పెరుగుతుంది, రోగం తగ్గుతుంది.

డా. అమ్మన్న పంతులు, ఉంగరాలవారి వీధి, సూర్యారావుపేట, కాకినాడ.

లేడీ డాక్టరులేని ఆస్పత్రి

ఆర్యా, ఖమ్మంజిల్లా, బూర్గంపహాడ్ తాలూకా కేంద్రం, పదివేల జనాభా గల గ్రామము. ఇక్కడ ఆసుపత్రిలో పది మంచాలున్నవి. అయితే స్త్రీలకు అవసరమయిన "లేడీ" డాక్టరు లేదు. అందువల్ల 80 మైళ్ల దూరాన ఉన్న ఖమ్మం వెళ్లవలసి వస్తోంది.

పి. పున్నం చంద్, మెయిన్ బజారు, బూర్గంపహాడ్.

ఎల్క్ట్రిసిటి కొత్త సర్వీసు కనక్షనులు

ఆర్యా, గత కొన్ని మాసములుగా ఎంట్రిసిటి వాడకందార్లకు క్రొత్త కనక్షనులు యిచ్చుట లేదు. ఎస్టిమేట్స్ తయారై ఉన్నను డిపార్టుమెంట్‌వారి మీటర్లు వేయుటకు స్టాకు లేదని చెప్పుచున్నారు. వాడకందారులు తమసొంత మీటర్లు యిచ్చెదమన్నను వారి మీటర్లు అనుమతించవని అనుచున్నారు.

రేట్లు హెచ్చించి మీదా వినియోగదార్లకు యీ కనీస సదుపాయమైనా చేసి తీరుదురని ఆశించుచున్నాము.

ఉప్పు వెంకట్రావు, కార్యదర్శి, పెయింటరుల సంఘం, విజయవాడ.

మా కాలేజిలో పరిస్థితులు

ఆర్యా, సుమారు 3000 లకు పైగా విద్యార్థులు చదువుతున్న మా కళాశాలలో కనీసం సైకిళ్లు పెట్టుకొనేందుకు కూడా తగు షెడ్స్ లేక పోవడం శోచనీయం. టరమ్ ఫీజులు కట్టడం మాకు పెద్ద సమస్యగా ఉంది. ఒకే కౌంటరు వద్ద ఒకే క్లాసియన్ ఉండటం వల్ల జాప్యానికి అవకాశా లెక్కువగా కల్గుతున్నాయి. కాలేజీ సమయంలోనే ఫీజులు కూడ చెల్లించవలసి ఉత్తర్వు ఉండటం వల్ల మాకు క్లాసులు పోయి, హాజరును కూడా కోల్పోవలసి వస్తోంది. లైబ్రరీలో అక్కడ కూర్చుని చదువుకోడానికి కూడా మాకు పుస్తకాలు ఇవ్వడం లేదు. పాత్య పుస్తకాలు అడిగితే లేవని సమాధానం వస్తోంది. ఈ విషయాలపై విద్యాధికారులు తగు శ్రద్ధ తీసుకుని విద్యార్థులకు న్యాయం చేకూరుస్తారని ఆశిస్తున్నాను.

ఎన్. గురుప్రకాష్, బి. కామ్ (తృతీయ), సర్. సి. ఆర్. రెడ్డి కళాశాల, ఏలూరు.

—:o:—

క్రీడారంగం:

వెస్ట్ ఇండీస్ జట్టుకు క్లిష్ట స్థితి

మెల్బోర్న్, డిసెంబరు 28 : వెస్ట్‌ఇండీస్ ఆస్ట్రేలియా క్రికెట్ టీంల మధ్య ఇక్కడ జరుగుతున్న 3వ టెస్ట్‌లో నేడు 3వ రోజున ఆట ముగిసే వేళకు వెస్ట్‌ఇండీస్ జట్టు 2వ ఇన్నింగ్స్‌లో 92 పరుగులకు 3 వికెట్లను కోల్పోయి క్లిష్టమైన పరిస్థితిలో పడింది. మొదటి ఇన్నింగ్స్ స్కోరుబోర్డు వెస్ట్ ఇండీస్ జట్టు 261 పరుగులకు చెదరబడి వుంది.

స్కోరు వివరాలు :—

వెస్ట్‌ఇండీస్ మొదటి ఇన్నింగ్స్‌లో 224 కాండవ ఇన్నింగ్స్‌కో 3 వికెట్లకు 92. (క్లైవ్ లిస్ట్ 26 పరుగులు చేశాడు. రిచర్డ్ 34 పరుగులతోను కర్టిజిలన్ 9 పరుగులతోనూ ఆడుతున్నారు. ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌లో 485 పరుగులు చేసింది. లిల్లీ పేస్ – 102, గారి కామెరూన్ – 109.

అయోధ్యా కాండ

యామిజోల పద్మనాభస్వామి

1 వసర్గ

అనడం సముచితమే. కాని స్వయంగా తన తనుజులను తన శరీర సంభూతులైన వసిష్ఠులతో పోల్చలంటే ఇంకేమున్నది? ఇంతకన్న విధంగా యీ ఉపమను చేసు సమర్థిస్తాను చూడండి. 'నా విసు: పృథివీసమ:' విష్ణువు అంతటివాడు భూపతి కాబోడు— అని అర్థాక్తి. దశరథుడు సాటిలేని మేటి రాజుగా ఉత్తరిలా పేరొందిన వాడని అయన నోటి వెంట వచ్చింది. ఆ సమయంలో అయిన పలుకుబడైన నిన్నువుగ చెప్పుకున్నవాడు. ఆ మహారాజు కొడుకులు నలుగురూ భుజాల్లాగ ఉన్నారు.అని నా నమ్మకం. ఇది— సముచితంగా ఉందని లోకపు పలుకులు స్వీకరించవచ్చు.)

—:రాముడు లోకాభిరాముడు:—

రేషామపి సుజాతేజా
రామో లోకస్య భూషణ: వీర:
స్వయం భూరివ భూతానాం
బభూవ గుణవత్తర: 6

సమస్త ప్రాణులలో బ్రహ్మవల్లె ఆ నలుగురిలో సకల సద్గుణ కర్మాకరుడైన రాముడు తండ్రికి మిక్కిలి ప్రేమాస్పదుడయాడు.

సహితే వైరుధీర్ఘస్య
రాజపుత్ర వరాత్మజ:
అర్థితో మాసు రోక్తో
జజ్ఞే విపు గ్నసాలస: 7

గర్విష్ఠియైన రావణుణ్ణి వధించవలసిందని వేల్పులు వేడుకొనగా మానవ లోకములో దశరథ నందనుడై అవతరించిన అతి విష్ణువు రాముడు.

కౌసల్యా జనని లేన
పుత్రేణానిల లేసిన
బుధా వరతి దేవానా
మదితిర్వజ్రిణ యథా 8

అదితినున్నవు రుద్ర వోయుల కంటగా కొడుకై పుట్టడం కన్నుగ్గ భాగ్యం ఏమనిచెప్పడం! వజ్రధారి— ఇంద్రుడు గ్రహ దేవతల అదితి అన్న కొడుకుగా నిలిగా చెప్పుకున్నాంతి భాగ్యశాలురో వలెనే.

వజ్రధారిగా అయిన ఇంద్రుడు పోరు. అయిన దేవతలు ఉండని ధన్యత. కనుక అదితి పుట్టిన నందనుడు రాముడే రాముని చిరునామాలు పెట్టి బాలం వజ్రం లాగా అయి ఇనుమా, ఉక్కులోనున్నా ఆయుధాలుచేస్తూ ప్రహరించాలి. 'అదితి తెమ్ముడు' అనే విశేషణం రాముడు అతి లోక పరాక్రమవుని చూపిస్తుంది.)

[సశేషం]

మాడూరి సమస్య

చింతగట్టు సమస్య

(రు. 10 బహుమతి పొందిన లేఖ)

మా వూరికి రోడ్ సౌకర్యం లేక జనం బాధపడుతున్నారు.

ఆర్. రామచంద్రయ్య, చింతగట్టు, (వరంగల్).

జెట్టిపాలెం కొరత

మా వూరికి రోడ్, బస్ ఉన్నాయి. కరెంటు మాత్రం లేదు.

అయితం వెంకటు సుబ్బలక్ష్మి, అయితం వెంకటసుబ్బారావు గారి కుమార్తె, జెట్టిపాలెం, మొగల్తూరు పోస్టు (ప.గో.)

దేవరకద్ర హైస్కూలు భవనం

మా వూరి ధర్మసత్రాన్ని హైస్కూలు భవనంగా నూర్చారు.

కె. సత్యనారాయణ, దేవరకద్ర (మ.న.)

చిత్రవిచిత్రం

'ప్రజారాజ్యం' వెంకటేశ్వరరావు!

సెం.4 సంవత్సరాలు, మద్రాస్—17 లో నెలకొనియున్న నూతన చిత్రనిర్మాణ సంస్థ. పేరు: జానుమాన్ ప్రొడక్షన్స్. ఈ చిత్రంలో కన్నిస్తున్న వెంకటేశ్వరరావుగారే ఈ సంస్థకు అధినేత.

జానుమాన్ ప్రొడక్షన్స్ తలపెట్టిన తొలి ప్రయత్నమే "ప్రజారాజ్యం" చిత్రనిర్మాణం. డిసెంబర్ 17 వ రేటి "డి" రియో

టర్లో నిర్మాత వెంకటేశ్వరరావుగారు వ్రాసిన "లముడే—రోకాభిరాముడే", అనే పాటను పి. సుశీలతోను, కొనరాజు వ్రాసిన మరోపాటను బాలసుబ్రహ్మణ్యం, సుశీల, వాణిజయరాంలతోను రికార్డు చేసారు. సంగీత దర్శకుడు బొప్పిలి బ్రహ్మానందం.

నరంగల్ ప్రాంత పల్లెసీమల్లో జనవరి నుంచి షూటింగ్ జరిగే ఈ చిత్రంలో నరసింహరాజు, సాక్షి రంగారావు, గోకిన రామారావు, కె. కె. శర్మ, కె. విజయ, జయమాలిని, అపర్ణ, పార్వతి, లక్ష్మీ ముఖ్యపాత్రధారులు.

డి. యస్. ప్రకాశరావు (స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో తయారయ్యే ఈ చిత్రానికి కథను నిర్మాత వెంకటేశ్వరరావుగారే వ్రాసారు. మాటలు రచనకు కె. ప్రసన్నను, ఛాయకు హెచ్. అప్పారావును ఎన్నుకున్నారు నిర్మాత వెంకటేశ్వరరావు.

ప్రకాశరావు, వెంకటేశ్వరరావు గార్లు ప్రజారాజ్యం చిత్రప్రాముఖ్యంలో ఏం సృష్టిస్తున్నారో వేచి చూద్దాం.

-శ్రీనివాస్

చెప్పేస్తా...



"పిన్నిగారితో మ్యాట్నీకి వెళుతున్నాను దానికి అందకపోతే ఫస్టుషో చూచి వస్తాను—మీ శ్రీమతి"

రాశిఫలం

29-12-75 సోమవారం

శక సం. 1897 పుష్యమాసం 8

మేషం:— మీరు శ్రమకుడినా ఫలితం ఎక్కువ. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. ఆరోగ్యం బాగుండదు.

వృషభం:— ఇతరులతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

మిథునం:— అవసరమైన సందేశాలు కలుగుతాయి. దైవ కార్యాలు నెరవేరతాయి.

కర్కాటకం:— వృత్తిలో మీ నూతనవకాశాలు లభిస్తాయి. నూతన విషయాలను తెల్సుకోగలరు.

సింహం:— ఆర్థిక వ్యవహారాలకి మెరుగు మాటాలు లభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

కన్య:— వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది. సోదరులతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి.

తులం:— రాజకీయ ఉద్యమ సమయానికి అందుతుంది. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

వృశ్చికం:— మీ కార్యక్రమాల్లో అనుకూలత లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది.

ధనుస్సు:— సామాజిక వ్యవహారాలో స్థానం లభించి. వ్యక్తిగతమైన వార్తలు వింటారు.

మకరం:— వ్యాపారంలో అదాయం పెరుగుతుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో లాభం లభిస్తుంది.

కుంభం:— అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

మీనం:— వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. ఎక్కువ కాలక్షేపాలు చేస్తుంటారు.

-మహేష్

OLD INN Royal Guard FORBES London DRY GIN

Premium quality.
Blended to perfection.

Try them...
you'll enjoy them
to the last sip.

FORBES
WINE DIVISION
FORBES FORBES CAMPBELL & CO. LTD
Charanjit Rai Marg, Bombay 400 001
197, Sardar Patel Road, Secunderabad 500 003, Phone: 73095

Imageads/Wd/121

ఆదిలాబాద్‌జిల్లాబీడీకార్మికుల మజూరీలు: ప్రభుత్వ ప్రకటన

హైదరాబాదు, డిశంబరు 28 : ఆదిలాబాద్ జిల్లా అడవులలో బీడీ ఆకులను సేకరించే కార్మికులకు మజూరీలు 33 1/3వంతు హెచ్చిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించినందుకు తానని సభ్యుడు సుజ్జాత్ యూనిటియన్ అధ్యక్షుడు శ్రీ మహమూద్ అహ్మద్ ఖుర్షీద్ హర్షం ప్రకటించారు. ఈ ప్రకటనను పురస్కరించు కొని బీడీ కార్మికులకు అందరికీ, కట్టకు 4 పైసలు బదులు 6 పైసల చొప్పున చెల్లించ బడుతుంది.

ఈ హెచ్చింపు ఫలితంగా ఆదిలాబాద్ జిల్లాలోని దాదాపు 25 వేలమంది బీడీ కార్మికులకు ప్రయోజనం కలుగుతుందని అయిన తెలిపారు.

కారు ప్రమాదంలో ఎక్సయిజ్ అధికారి, మరి ఇద్దరి మృతి

చిత్తూరు, డిసెంబరు 28: ఎక్సయిజు శాఖ డిప్యూటీ కమిషనరు శ్రీ అంజయ్య ఇక్కడకు 15 మైళ్ళ దూరంలోవున్న కొత్తకోట రైల్వే బ్రిడ్జి వద్ద కారు ప్రమాదంలో మరణించారు. ఆయనతోపాటు కారు డ్రయివరు, ఒక కానిస్టేబులుకూడా అక్కడికక్క మరణించినట్లు తెలుస్తున్నది.

విజయవాడ వెళ్లే ఆర్. టి. సి. బస్సు, ఎక్సయిజు కమిషనరు కారు ఢీకొనడంవల్ల ఈ ప్రమాదం జరిగింది. కారులో ప్రయాణిస్తున్న ఆయన భార్య, కుమార్తెలకుకూడా తీవ్రంగా గాయాలు తగిలాయి. ఇద్దరినీ ఆస్పత్రిలో చేర్చారు. కుమార్తె పరిస్థితి ఆందోళనకరంగా వుంది. (స్వ. వి.)

భవనం కూలి ఒకవ్యక్తిమృతి

బొంబాయి, డిశంబరు 28:శివాజీనగర్‌లో నిర్మాణంలోవున్న ఒక భవనం కూలిపోవడం వల్ల ఒక వ్యక్తి మరణించాడు. ఒక బాలికలో సహా ముగ్గురికి గాయాలు తగిలాయి.

మరణించిన వ్యక్తి భవన నిర్మాణాన్ని కాంట్రాక్టు కు తీసుకున్న అతని కుమారుడు. వయసు 22 ఏళ్లు. కాంట్రాక్టరు బర్కత్ అలీ, గాయపడిన వారిలో ఒకరు.

చిత్తూరు, కడప జిల్లాల్లో చిన్న పరిశ్రమల స్థాపన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు28: చిత్తూరు, కడపజిల్లాల్లో అణు పరిశ్రమలు నెలకొల్పేలా చూడు, ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల అభివృద్ధిసంస్థ ఇటీవల రూ. 7.65 లక్షలు వ్యయంతోగల నలు యూనిట్లకు సహకారం మంజూరుచేసింది.

సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎమ్.కె. మురళీధరరావు ఇటీవల విద్యావంతులైన నిరుద్యోగులను ఉపాధి కల్పించే నిమిత్తం విస్తృతంగా ఈ జిల్లాల్లో పర్యటించి, కలెక్టర్, పరిశ్రమలశాఖ అధికారుల సమక్షంలో అక్కడక్కడ బుణదరఖాస్తులకు పరిష్కారంచేశారు. ఇందుకు లఘుపరిశ్రమల అభివృద్ధిసంస్థ రూ. 765 లక్షల బుణాలను అందజేస్తుంది.

ఈ బుణంలో పైరెండు జిల్లాల్లోను అనేక రంపపు మిలులు, నూనె మిల్లులు, రిగ్గులు, రాళ్లుకొట్టే పరిశ్రమలు, స్టీల్ విడిభాగాలు ఉత్పత్తిచేసే యూనిట్లు ఏర్పడ దానికి పీలుకలుగుతుంది.

ఎయిర్-ఇండియా కొత్త బోయింగ్ 747 విమానం

బొంబాయి, డిసెంబరు 28 : ఎయిర్ ఇండియారు సంబంధించిన 5వ బోయింగ్ 747'ఎంప్రెస్ ఆఫ్ ఇండియా' విమానం న్యూయార్క్, లండన్, ఫ్రాంక్‌ఫర్టు, ఢిల్లీ మీదుగా శాంతాక్రూజ్‌లో అడుగుపెట్టింది.

ఎయిర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కె. కె. ఢిల్లీ, సీనియర్ అధికారులు శ్రీయుతులు కూడా, కె. జి. అప్పుస్వామి ఈ విమానానికి స్వాగతం చెప్పారు.

ఈ విమానం పూర్వం 747 విమానాల కంటె ప్రత్యేకమైనది. దీనిని ఎయిర్, ఇండియా లార్డ్ స్టూడియో వారు డిజైన్ చేశారు. ఇందులో 24 ఫస్ట్‌క్లాస్ సీట్లు, 329 ఎకానమీ సీట్లు, 16 టాయిలెట్లు వున్నాయి. ఈ కొత్త విమానం ఖరీదు 40 మిలియన్ డాలర్లు.

గురువారంనాడు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణస్వీకారం చేసిన కేంద్ర ప్రభుత్వ సహాయమంత్రులు శ్రీయుతులు వి. గాడ్గిల్, పి. వి. నరసింహారావు, సయ్యద్ నూరుల్ హసన్.

దేశప్రయోజనాలదృష్ట్యానే ప్రపంచసమస్యలపై నిర్ణయాలు: విదేశాంగమంత్రి చవాన్ స్పష్టీకరణ

చండీగఢ్, డిసెంబరు 28: భారతదేశం అనుసరిస్తున్న విదేశాంగ విధానం—విజయం ప్రజలకు అర్థికంగా మేలు చేకూర్చడం, ప్రపంచశాంతిని సుస్థిరంగా గావించడమేనని విదేశవ్యవహారాలమంత్రి శ్రీ వై. బి. చవాన్ స్పష్టం చేశారు.

భారత జాతీయ కాంగ్రెసు 75 వ వార్షిక సమావేశాలలో 'భారత విదేశాంగ విధానం' గురించిన ఒక వ్యాసంలో శ్రీ చవాన్ మరం పాటిస్తున్న నిబంధ నీతి సమస్యలపై అంతర్జాతీయ సమస్యను దాని మంచి చెడు లనుబట్టి మన జాతీయ ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుంటూ అంతర్జాతీయ ఉద్రిక్తతల సడలింపు గురించి కూడా గమనిస్తూ సమయోచిత నిర్ణయాలు చేయడం జరుగుతున్నదని తెలిపారు.

'అమెరికాలో మంచి సంబంధాలు పెంపొందించడానికి భారత్ ప్రయత్నిస్తున్నది.

'మన దేశంలో సామాన్యుని స్థితిగతులను మెరుగుపరచడం, దేశ భద్రతపట్ల శ్రద్ధ వహించడం, ఈ రెండూ దృష్టిలో వుంచుకునే మన విధానాలను నిర్ణయిస్తూ వచ్చాము. సాంఘిక ఆర్థిక రంగాలలో తరలమ భేదాలు వుంటున్నాయి. వాటిని తొలగించడం, నచ్చదను మరింత వ్యాయామయిన విధంగా సంపత్తి చేయడం అవసరం. మన ప్రదేశిక పాదులకు, సార్వభౌమాధికారానికి, స్వాతంత్ర్యానికి ప్రమాదం వాటిల్లే పరిస్థితులను జాగ్రత్తగా కనిపెట్టుతూ వుండాలి. సరిహద్దుల భద్రత మన విదేశాంగ విధానంలో కీలకమయిన పాత్ర వహిస్తున్నది.

'రాజకీయ రంగంలో సామరస్య స్వభావం మరింతగా చోటు చేసుకుంటూ వుంటే దేశాలమధ్య ఆర్థిక సృత్యాసాల తొలగింపు ప్రపంచ ప్రజల కర్తవ్యం కావాలి.

"ఆసియా లదిలల సామరస్యం దేశాలలో సన్నిహిత అవగాహన ఆధారంగా మన జాతీయ ప్రయోజనాలు పరిరక్షించుకోవడానికి, సంపాందడానికి ప్రయత్నిస్తున్నాం. పాశ్చాత్య దేశాలతోను, దూరపు ప్రదేశాలతోను కూడా ఇలాగే వ్యవహరిస్తున్నాం. ఆసియాలో అనేక రంగాలలో సహకారం ద్వారా సత్సంబంధాలు ఏర్పడివున్నాయి. ఆసియాలో చేసుకున్న శాంతి, మైత్రి, సంధి పూర్తిగా మన విదేశాంగ విధానానికి అనుగుణమయినదిగా వుంది. ఎవరినీ వ్యతిరేకతతో చేసుకున్న సంధి కాదు అది.

"ఇక సర్వమానవుల సిట్టు మన విధానం సువిదితమే. యుద్ధక్రమణవలన కలిగిన ప్రయోజనాలను అట్టే పెట్టుకోరాదని, పాలస్తీనా వాసుల న్యాయమయిన హక్కులు నిర్మించాలని మనం కోరుతున్నాము. అరబ్‌లకు మన మద్దతు కొన్ని సూత్రాల ఆధారంగా ఇవ్వబడుతున్నది. ఆక్రమిత ప్రాంతాలను ఖాళీ చేసి అరబ్‌ల హక్కులు పునః ప్రతిష్ఠించాలని, అరబ్ ప్రజల స్థిరపడాలని వాంఛిస్తున్నాము.

"శాంతియుత అణుశక్తి కార్యక్రమాలపై అప్రసాతంలో కూడిన అదుపు, అణుధాయిలను మనం వ్యతిరేకిస్తున్నాము. నిర్బంధాలను విధించడంకాదు ఇప్పుడు కావలసింది. ప్రపంచ వినాశనాన్ని తెచ్చిపెట్టగల అస్త్రాల వ్యాప్తిని నిరోధించడం, ఆ ప్రమాదాన్నిపూర్తిగా తొలగించడం అవసరం. సామరస్యం, ఉద్రిక్తతల సడలింపు కోసం మనం ముఖంగా కృషి చేస్తున్నాకూడా అరుదుగల పాటికి అగ్రరాజ్యాలు విగుడవడంవలన ఇంకా ప్రమాదం అలాగే వున్నది. ఈ పరిస్థితులలో భారత్ అనుసరిస్తున్న నిబంధ నీతి, శాంతియుత సహజీవనం విధానం గతంలోవలెనే ఈ నాడుకూడా ఎంతయినా అవసరమైనదిగా వున్నది."

సర్వోదయోద్యమ లో సయోధ్య : బావే మధ్యవర్తిత్వం

పౌనార్, డిశంబరు 28: శ్రీ జయప్రకాశ్ నారాయణ ప్రారంభించిన బీహార్ ఉద్యమ సందర్భంగా సర్వోదయ ఉద్యమంలో తలెత్తిన విభేదాలను పరిష్కరించి సమైక్యతను సాధించటానికి అతిత్వరలో ఆచార్యభావేవూను కోగలరనే అభిప్రాయాన్ని భూదానోద్యమ రజతోత్సవాలకు హాజరైన ప్రతినిధులు వ్యక్తం చేశారు.

ఉభయవర్గాలమధ్య సామరస్య సాధనకు శంతవరకూ జరిగిన ప్రయత్నాలు ఫలించలేదు. అయితే సమైక్యత అవసరమన్న విషయాన్ని ఉభయపరులూ యిప్పుడు గుర్తించారు స్వవిషయం గమనార్హమని ఒక సీనియర్ సర్వోదయ నాయకుడు అన్నారు. ఈ విషయంలో చేదిచూడు అన్న పద్ధతే మంచిదనే అభిప్రాయాన్ని పలువురు సీనియరు సభ్యులు వ్యక్తంచేశారు.

సామ్యవాద సిద్ధాంతాలపై రాజ్యసభ సభ్యుడు శ్రీ హర్నర్‌జేత్ మాట్లాడుతూ ప్రమాణ ఒక గ్రంథానికి పీఠిక వ్రాయా, ధనికులకు, పేదవారికి కూడా సమానమైన అవకాశాలు పంచడానికి స్వేచ్ఛ లేనప్పుడు స్వాతంత్ర్యానికి అర్థం లేదని, ఇవాళ సమాజంలో ఎటువంటి స్వాతంత్ర్యాన్ని అనుభవించలేకపోతున్నారని శ్రీ జార్జి అన్నారు. అంటరానితనానికి కారణాలు హింసే స్వేచ్ఛను కల్పించడానికి గానూ ప్రజాతీర్పును అమలు పరచడం, సామ్యవాద సూత్రాన్ని అనుసరించడం అవసరమైనదని ఆయన చెప్పారు.

నగర వార్తలు

విద్యుత్ పరికరాల కర్మాగారంలో ప్రాతినిధ్యం

భారత్ భారీ విద్యుత్ పరికరాలసంస్థలో కర్మాగారం స్థాయిలో కార్మికులు పాల్గొనే పథకంపింద ఈ దిగువ పేర్కొనబడిన వారు పాల్గొంటారని, కార్మికసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. రాజసరస్వయ్య తెలియజేశారు. శ్రీయుతులు మొహిద్ అలీ అరవ్వీ (సహ అధ్యక్షుడు) ఎ. ఉమా మహేశ్వరరావు, కె. నరసింగరావు, కుర్‌పారావు, కె. జేమయ్య, ఎస్. బంగయ్య, ఎస్. ఎ. కృష్ణం, తిలాక్ హుస్సేన్, కె. నారాయణరెడ్డి, నరసింహారావు, రసింధర్‌రెడ్డి (సభ్యులు.)

భట్టరాజ యువజన సంఘం

స్థానిక వి. వి. కళ్యాణ (గారిగుడ బస్ డిపో ఎదురుగా) భట్టరాజ యువక సత్యనారాయణ సమావేశం డి. లక్ష్మణరాజు వైద్య (రాష్ట్ర సంఘాధ్యక్షులు) అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు కె. నారాయణరాజు శేఖరరాజు, సి. రామరాజు, ఎం. సుందరరాజు, సి. గోపాల్‌రాజఖిల్, హెచ్. శివరాజు (న్యాయవాది) సి. జయరామరాజు ప్రభాకరరాజు ప్రభృతులు యువకుల సమస్యలు, క్రమశిక్షణ, ఈ సంఘపు లక్ష్యం ఉద్దేశములను గూర్చి ఉపన్యసించారు. తర్వాత జరిగిన సత్కారసభలో యువకులలో "కార్య నిర్వాహక వర్గం" ఏర్పాటు చేశారు.

గౌరవాధ్యక్షులు శ్రీయుతులు శ్రీ వి. జయరామరాజు, హెచ్. శివరాజు, అధ్యక్షులు శ్రీయుతులు ప్రభాకరరాజు, ఉపాధ్యక్షులు శ్రీ డి. విజయరామరాజు, జయరామరాజు కార్యదర్శి శ్రీ కె. చంద్రశేఖర్‌రాజు, సహాయ కార్యదర్శులు శ్రీయుతులు సి. మోహన్‌రాజు, పి. హరనాథరాజు, కోశాధికారి శ్రీ వి. చెంచయ్యరాజు, సాంస్కృతిక కార్యదర్శి శ్రీ పి. హెచ్. రమేశరాజు, అల్లరైట్రింగ్ కార్యదర్శి విజయ నిర్మలరాజు, సంఘ పదమూడు సభ్యులతో ఒక "సలహాసంఘము" ఏర్పడినది. శ్రీ డి. లక్ష్మణరాజు వైద్య అభినందనలతో శ్రీ హెచ్. శివరాజగారి (న్యాయవాది) కృతజ్ఞతలతో కార్యక్రమం ముగిసింది.

అంతర్ విశ్వవిద్యాలయ అథెటిక్ పోటీలు

అంతర్ విశ్వ విద్యాలయ అథ్లెటిక్ పోటీలు నేటినుంచి నూతన లోయలుఇక్కడి లాల్ బహదూర్ స్టేడియంలో జరుగుతున్నాయి. ఈ పోటీలను గవర్నరు శ్రీ ఎస్. చౌహాన్ రెడ్డి ప్రారంభించారు. 67 విశ్వ విద్యాలయాలనుంచి వెయ్యిమందికి పైగా బాలబాలికలు క్రీడలలో పాల్గొంటున్నారు. ఈ పోటీలను విశ్వ విద్యాలయం వారు కేంద్ర రాష్ట్రప్రభుత్వాల ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్నారు.

మీర్ కాసిమ్ అలీ

రెండుసార్లు జాతీయ పార్లియమెంటు అయిన మీర్‌కాసిమ్ అలీ జైపూర్‌లో ఫిబ్రవరి 6 నుంచి 15 వరకు జరగనున్న జాతీయ షూటింగ్ పోటీల్లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు నాయకత్వం వహిస్తారు.

తెలంగాణా పతిస్‌దార్ల సంఘం ఎన్నికలు

హైదరాబాదు, డిసెంబర్ 28: తెలంగాణా గ్రామ పటేదార్ల కేంద్ర సంఘం అధ్యక్షులుగా శ్రీ హెచ్. రామకృష్ణరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. బుచ్ మోహన్‌రావు ప్రధాన కార్యదర్శిగా శ్రీ సి. లక్ష్మీ నరసింహారావు సహాయకార్యదర్శులుగా శ్రీ వై. భాస్కరరావు ప్రభృతులు, కార్యదర్శి ప్రకటించారు. సంఘం అధ్యక్షులు శ్రీ రామకృష్ణరావు అధ్యక్షతన జరిగింది. సంఘం అన్ని బల్లాలకు ప్రతినిధ్యం వహించడానికి నిర్ణయించారు

విద్యామంత్రికి టీచర్ల విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు 28: ఉమ్మడి ఉద్యోగాల పదవీవిరమణ చేసిన ఉపాధ్యాయుల ఆప్షన్ సమస్యపై ఒకటి విద్యామంత్రి శ్రీ మందరపవేంకటకృష్ణారావుకు కలసి ఒక వినతిపత్రం సమర్పించారు.

గత రెండున్నర సంవత్సరాలుగా కేవలం రు. 150 స్టైపెండుతో పని చేస్తున్న ఉపాధ్యాయుల బృందాలను ఆ పత్రికలో వారు వివరించారు. పల్లా పని చేస్తున్నారు ప్రభుత్వ ఉత్తరువులకు విరుద్ధంగా కొత్తవారిని నియమిస్తున్నారని, తమ సేవలను క్రమబద్ధం చేయడం జరగలేదని అందులో పేర్కొనబడింది. అలా కొత్తగా జరిగిన నియామకాలను రద్దు చేయాలని శ్రీ ప్రతినిధివర్గం మంత్రిని అర్థించింది. పి. ఇ. టి., ఎస్. జి. టి. టి. ఖాళీలను జిల్లా వారీగా భర్తీచేయించాలని, స్టైపెండుమీద పని చేస్తున్న వారికి రెండింతలు పొందని ఉపాధ్యాయులను టి.ఇ.టి. అనే స్థానాలు ఖాళీలలో నియమించాలని అర్థించారు.

మంత్రి వారి విజ్ఞప్తిని పరిశీలించి, ప్రభుత్వం ఒక నిర్ణయం త్వరలో చేయగలదని హామీ ఇచినట్లు శ్రీ పాషా తెలుపుతున్నారు.

జాతీయ విద్యార్థి సంఘం ఆంధ్రప్రదేశ్ విభాగం అధ్యక్షుడు శ్రీ జక్రీర్ పాషా నాయకత్వంగల ప్రతినిధివర్గంలో శ్రీయుతులు పి. యాదగిరిరెడ్డి, సయ్యద్ ఇక్బాల్ అహమద్, కె. నరసింహులు ఉన్నారు.

కాఫీ ధర తగ్గింపు

బెంగుళూరు, డిసెంబరు 28 : కాఫీ ధరను పౌండుకు పది పైసలు తగ్గించడానికి కాఫీబోర్డు నిర్ణయించినట్టు చైర్మన్ శ్రీ కె. జి. పి. రెడ్డి చెప్పారు.

చిల్లరగా కొనుక్కునే వారికి ఈ ధర ఫిబ్రవరి మొదటి తేదీ నుంచి అమలులోకి వస్తుంది. కాఫీ రకాలను బట్టి కిలోకి 12 పైసలనుంచి 16 పైసలవరకు తగ్గింపు వుంటుందని శ్రీ రెడ్డి చెప్పారు.

నెస్కాఫీలో అమ్మే కాఫీ పొడి మాత్రం 76 అంతం పరకు కిలో రు. 16.50, పాల్గొన్నది రు. 11.70 కే అమ్ముతారని ఆయన తెలియజేశారు.

వైద్య ప్రవీణుల రాక

[illegible]

డా. జి. అలకమ్మరావు [illegible], (పకాశం (జిల్లా), పి.పి. గవర్నమెంట్ [illegible]

29, 30, 31.12.75 [illegible] (గుంటూరు)

COLLEGE OF TECHNOLOGY & ENGINEERING

Opp H Town Police Stn., Dabagardens, VISAKHAPATNAM-4. | Opp. Kamma Hostel, Governorpet, VIJAYAWADA-2. | 110, S. D. Road, Paradise X Roads, SECUNDERABAD-3.

ఈ దిగువ ఇంజనీరింగ్ డిప్లమాలకు మరియు డిగ్రీలకు

ఉద్యోగులకు, నిరుద్యోగులకు, Postal/Personal కలిసి పొందుటకు ప్రవేశము కలదు. ప్రాస్పెక్టస్ వెంట రు. 4/- నగదు లేక M. O. ద్వారా.

1. A. M. I. E. :- స్టూడెంట్‌షిప్. సెక్షన్ 'A', & 'B'
2. A.M.I.E.T.E. (ఎలక్ట్రానిక్స్):- స్టూడెంట్‌షిప్. సెక్షన్ 'A' & 'B'
3. A.M.Ae.S.I. (ఏరోనాటికల్):- స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
4. A. M. I. I. Chem. E. (కెమికల్):- స్టూడెంట్‌షిప్. పార్టు. I & II
5. I. E. R. E. (ఎలక్ట్రానిక్స్ మరియు రేడియో ఇంజనీరింగ్) (U. K) ఈ వైకోర్సులన్ని B. E. డిగ్రీకి సమానము.
6. A. M. I. A. E. (ఆటోమొబైల్):- స్టూడెంట్‌షిప్. సెక్షన్ 'A' & 'B'
7. L.C.E., I.M.E., L.E.E & L.E.C.E. :- (ఎల్‌ట్రన్స్ & వైకోర్)

ప్రవేశ అర్హత:- మెట్రిక్, ఇంటర్‌మీడియట్. బి. యస్.సి.

ఇంజనీరింగ్ డిప్లమా మెట్రిక్ కానివారు, దిగువ కోర్సులకు అర్హులు.

8. Automobile Mechanic 9. Refrigeration & Air-Conditioning 10. Draughtsman 11. I.T.I. Standard (a) ఆటోసర్వీసింగ్ (b) కార్పెంటరీ (c) వెల్డింగ్ (d) ఎలక్ట్రిక్ వైరింగ్

సౌకర్యములు:- లైబ్రరీ, ప్రాక్టికల్ ట్రైనింగ్ మరియు హాస్టల్ వసతి.

ఆఫీసు వేళలు: 9 A. M. to 1 P. M. & 5 P. M. to 8 P. M. ఆదివారము: 9 A.M. to 2 P.M.

ప్రిన్సిపాల్ B. N. REDDY, B.E.,M.I.E. (I). లీస్ ఇంజనీర్ (Retd.) సికింద్రాబాద్.

గమనిక: కొన్ని సీట్లకు మాత్రమే ప్రవేశము కలదు. త్వరపడండి. తరగతులు 29—12—75 నుండి ప్రారంభము.

76 ఆఖరులోగా భూముల పంపిణీ పూర్తి: భూదాన రజతోత్సవ సమ్మేళన్ పిలుపు

పౌనార్, డిసెంబరు 28 : నిరాశ్రయులు నిమిత్తం నిమిత్తమూ, సేద్యం నిమిత్తమూ భూముల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయటానికి 1976వ సంవత్సరం ఆఖరున తుది గడువుగా నిర్ణయించాలని భూదాన రజతోత్సవ సమ్మేళన్ ఒక ప్రకటన చేసింది.

ఈ కార్యాన్ని సాధించటానికి జనశక్తి, సజ్జనశక్తి, విద్యజ్జన శక్తి, మహాజనశక్తి, శాసనశక్తి ఏకం కావాలని సమ్మేళన్ తన ముగింపు ప్రకటనలో పిలుపు యిచ్చింది.

సమ్మేళన్ కార్యదర్శులలో ఒకరైన శ్రీ నరేంద్ర డూబే ఈ ప్రకటన జారీ చేశారు. పదుగురితో పాటుపై నిలవటం, పార్టీల జోలికి పోకపోవటం, రాజకీయాల నుండి విముక్తులు కావటం అన్న విషయాలలో సమ్మేళన్ తన విశ్వాసాన్ని ఈ ప్రకటనలో పునరుద్ఘాటించింది.

సమాజంలో క్రమశిక్షణ పాటుకొల్పటానికి మేధావులు, విజ్ఞులు, ఆచార్యులు, ఋషులు ఒక నైతిక శక్తిగా రూపొందటానికి దోహదం చేయాలని సమ్మేళన్ లభిప్రాయపడింది.

దేశంలో శాంతిభద్రత, స్థిరత్వం నెలకొనటానికి సమాజంలో క్రమశిక్షణ అవసరమని, నైతిక ఆధ్యాత్మిక రంగాల ద్వారా అది నెలకొల్పబడాలని ఈ ప్రకటన విశదం చేసింది. ఇందుకు అనువైన వాతావరణాన్ని భూదాన, గ్రామదాన, గ్రామ స్వరాజ్యాల ద్వారా సాధించవచ్చునని ఈ ప్రకటన పేర్కొన్నది.

హరిజనోద్ధరణ, మద్యనిషేధం, కుష్ఠు పీడితుల సేవ మున్నగు గాంధిజీ కార్యక్రమాలను అనుసరించాలని, గ్రామాలలో నిరుద్యోగాన్ని ఖాదీ, గ్రామోద్యోగ కార్యక్రమాల ద్వారా నిర్మూలించాలని ఈ ప్రకటనలో కోరటం జరిగింది.

సర్వోదయోద్యమ లో సయోధ్య : బావే మధ్యవర్తిత్వం

పౌనార్, డిశంబరు 28: శ్రీ జయప్రకాశ్ నారాయణ ప్రారంభించిన బీహార్ ఉద్యమ సందర్భంగా సర్వోదయ ఉద్యమంలో తలెత్తిన విభేదాలను పరిష్కరించి సమైక్యతను సాధించటానికి అతిత్వరలో ఆచార్యభావేవూను కోగలరనే అభిప్రాయాన్ని భూదానోద్యమ రజతోత్సవాలకు హాజరైన ప్రతినిధులు వ్యక్తం చేశారు.

ఉభయవర్గాలమధ్య సామరస్య సాధనకు శంతవరకూ జరిగిన ప్రయత్నాలు ఫలించలేదు. అయితే సమైక్యత అవసరమన్న విషయాన్ని ఉభయపరులూ యిప్పుడు గుర్తించారు స్వవిషయం గమనార్హమని ఒక సీనియర్ సర్వోదయ నాయకుడు అన్నారు. ఈ విషయంలో చేదిచూడు అన్న పద్ధతే మంచిదనే అభిప్రాయాన్ని పలువురు సీనియరు సభ్యులు వ్యక్తంచేశారు.

పరంగల్ సెంట్రల్ బాంకు నూతన పాలకవర్గం

పరంగల్లు, డిశంబరు 27 : పరంగల్లు జిల్లా సహకార కేంద్ర బాంకుకు సహకార శాఖ రిజిస్ట్రార్ నియమించిన కొత్త పాలక వర్గం డిశంబర్ 21న పదవీ బాధ్యతలను స్వీకరించింది.

పాలక వర్గ సభ్యులు : అధ్యక్షుడు) శ్రీ గోకా రామలింగం, డైరెక్టర్లు: శ్రీ ఎస్. రామాచారి, శ్రీ సి. రామచంద్రయ్య, శ్రీ ఆర్. వెంకట్రామరెడ్డి, శ్రీ రావూరి వీరయ్య, శ్రీ జన్నారెడ్డి జనార్దన్ రెడ్డి, (ఎం. ఎల్. ఏ.) శ్రీ సంతోష్ చక్రవర్తి (ఎం. ఎల్. ఏ.)

సహకార వ్యవస్థ సుస్థిరంగా నిలదొక్కుకోడానికి, అధికోత్పత్తి సాధనకు బాంకు కొత్త పాలక వర్గం కృషి చేయగలదని తరువాత జరిగిన సమావేశంలో పలువురు వక్తలు పేర్కొన్నారు.

ఈ సమావేశానికి శ్రీ రామలింగం అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు టి. హయగ్రీవాచారి, ఎస్. యత రాజారావు, టి. పురుషోత్తమ రావు, (శాసన సభ్యులు) జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ బి. జనార్దన్ రెడ్డి, డి.సి.ఎం.ఎస్. అధ్యక్షుడు శ్రీ పి. జనార్దన్ రెడ్డి సి. ఎం. ఎస్. అధ్యక్షుడు శ్రీ జి. తిరుపతి రెడ్డి, కోటపాటి యూనియన్ ట్రయినింగ్ కాలేజి పరంగల్ సెంటర్ వైస్ప్రిన్సిపాలు శ్రీ రామసుబ్బారెడ్డి, జనగామ భూమి తనఖా బాంకు అధ్యక్షుడు శ్రీ సీతారామ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ టి. గోపాల్ రావు బాంకు కొత్త అధ్యక్షుడు శ్రీ గోకా రామలింగం ఆధ్యక్షతన ప్రసంగించారు.

శ్రీ సంతోష్ చక్రవర్తి వందన సమర్పణ చేశారు.

పురపాలక సంఘంలో అంతా మహిళలే !

షోలాపూర్, డిసెంబరు 28: అంతర్జాతీయ మహిళా సంవత్సరాన్ని పురస్కరించుకుని షోలాపూర్ జిల్లాలో ఒక్క పురపాలకసంఘం కమిటీ అన్నింటికీ స్త్రీలను చైర్మన్‌గా నియమించారు. పురపాలక సంఘం అధ్యక్షురాలు శ్రీమతి ప్రభావతి జడ్‌బూకె.

ఆచార్యుల సమావేశం

పౌనార్, డిసెంబరు 28: భూదాన ఉద్యమానికి సంబంధించిన 'ఆచార్యకుల' ప్రత్యేక సమావేశం ఒకటి జనవరి 15న జరుగుతుంది.

ఆచార్య వినోబా భావే సమక్షంలో ఏర్పాటు చేసే ఈ సమావేశానికి 20 మంది ఆచార్యకులు హాజరవుతారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు :

దొంగల్లో మొనగాడు
ఇద్దరు
మాగవుడు—దానవుడు
రామదాసు
పాపమాన్ విజయం
గుర్గం—నరకం
ఈడాలం దంపతులు
పవిత్రబంధం
ఎదురులేని మనిషి
పగ్గాలు
గుణవంతుడు
మంత్రాలమగ్గు
తేలు
బుద్ధిమంతుడు జమీందార్
తాటిరాముడు
జ్వాలాద్వీప రహస్యం
దేవుడులాంటి మనిషి

హిందీ:

రాజకుమార్
జీతే
దో ఉస్తాద్
వీరాగవ్—వీరాదేశీ
మవుంటో
శాంతి, అలంకార్
టికిక్, శాలు
సాగర్
కమల్
ప్రభాత్, రీగల్,
అంజలి
సంగం, రాజేశ్వర్
సత్య
బాబుల్
వెంకటేశ, పారడైజ్
బసంత్, మీరా,
చిత్రాణి, శోభన
సుదర్శన్—35
సుదర్శన్—70
జగత్
బాలాజి
సెలెక్ట్
శారద
అప్సరా

అల్కా
రామకృష్ణ—70, మహేశ్వరి
స్కైలైన్
ప్రకాశ్
రవి మహల్

రాంపూర్ కా లక్ష్మణ్
ప్యాసా
సూరజ అపూర్ చాంద్

లవ్ మ్యారేజ
కహానీకిన్‌మల్‌కీ
పరిణయ్
ప్రతిజ్ఞ
సన్యాసి
ఉల్‌జన్
అంకూర్
ఫరార్
గీత్ గాతా చల్
కహతే హై మజ్‌నూ రాజా

ఇంగ్లీషు

ది గ్రేట్ విక్టిమ్
హెల్ రైడర్స్
ది వర్‌జిన్ అండ్ ది జిప్సీ
40 కారెట్స్
కంపానెరోస్
పేర్‌చెల్ గ్రాండ్
న్యూయార్క్ కాలింగ్
ఎనైస్ సెక్రీగల్
రైడర్ ఆన్ ది రైన్

పాలెస్
ఆశా
జమ్మద్,
సుధా, అజంతా
అలోక్
శీష్ మహల్
నవరంగ్
జియా
రాయల్
దిల్‌షాద్, ప్రశాంత్
కల్పనా
విక్రాంతి, సంగీత్
రామకృష్ణ—35
తాజమహల్

ఉదయంసినిమాలు

తెలుగు :

సీతారామ
సాగర్
అనార్
మిక్
ప్రభాత్,
బాలాజి
రవళి
సుదర్శన్—70
సుదర్శన్—35
కమల్
రీగల్
శాంతి
సంగం
జ్యోతి
ప్రసాద్

సుందరి
పాలెస్
దిల్‌షాద్
అలోక్
విక్రాంతి
రత్నా
అనంత్

వెంకటేశ
సంగీత
చాలు

వినోదా దేవదాసు
కథా నాయకురాలు
ఇద్దరికం
మురళి కృష్ణ
వెలుగు నీడలు
కులగోత్రాలు
రాజమకుటం
భీష్మ
ఇద్దరమ్మాయిలు
నేనూ నాదేశం
అకాశరామన్న
మాయాజజార్
భార్యాభర్తలు
పేదరాశిపెద్దమ్మకథ
ఖైదీ రంగడు

హిందీ:

ఇజ్జత్
అపరాధ్
మహానవన్ తీర్థయాత్ర
చల్‌తీకా నామ్‌గాడి
ధూంధ్
ఫుట్‌పాత్
విక్టోరియా 203

ఇంగ్లీషు:

కైట్ హవుస్,
డ్రీంలాండ్
జెన్‌హార్
టు సర్ విత్‌లవ్

పిల్లలు ఆరోగ్యంగా వుండాలంటే పుష్టికరమైన ఆహారాన్నివ్వాలి. అట్లాగే పైరు మొక్కలకు నత్రజని, భాస్వరం, పొటాష్‌లతో కూడిన పోషక పదార్థాలు అందజేయాలి. అప్పుడే పండుదిగుబడులు బాగుంటాయి, రాలుబడి ఎక్కువౌతుందికూడా.

ప్రస్తుతం ఎరువుల ధరలు పెరిగిపోయిన మాట వాస్తవమే. అందుచేత ఖర్చులు తగ్గించుకోడానికి పైర్లకు యూరియా మాత్రమేవేస్తే సరిపోదాఅని మీలో కొందరు అనుకోవచ్చు. కాని యూరియా మాత్రమే వేస్తే...పైరు మొక్కలలో బీడలు, లెగుళ్ళ నిరోధక శక్తి తగ్గిపోతుంది. అంతేకాదు పైరు నీటి ఎద్దడిని తట్టుదునే శక్తిని కూడా కోల్పోతుంది. భాస్వారం కూడా క్రమేణా తగ్గి పండుదిగుబడులు క్షీణించిపోతాయి.

భాస్వరం, పొటాషులు వాడినప్పుడే మొక్కలు నత్రజనిని గ్రహించుకోగలుగుతాయి. ఈ మూడు పోషక పదార్థాలు వాడితే పైరు మొక్కలు బాగా ఎదిగి, అధికరాలుబడి, అధిక లాభాలు వస్తాయి. ఈ నిజమైన్ని రుజువుచేసిన పరిశోధనా ఫలితాలను పరిశీలించండి.

| వే

సి. పి. ఐ. తో చేతులు కలుపవలసిందిగా మార్క్సిస్టులకు పి లు పు

కలకత్తా, డిసెంబరు 28: స్వాతంత్ర్యాలు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాలలో సి. పి. ఐ. తో చేతులు కలుపవలసిందిగా మార్క్సిస్టులకు పార్టీ జాతీయ సమితి కార్యదర్శి శ్రీ ఇంద్రజీత్ సిన్హా విజ్ఞప్తి చేశారు.

పార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా శుక్రవారంనా డిక్కడ జరిగిన సభలో మాట్లాడుతూ మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం అటు రష్యన్ కమ్యూనిస్టు పార్టీలో గానీ, ఇటు చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంతో గానీ చేరనందువల్ల అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో ఈ పార్టీ ఎటూ కలవని ఏకాకి అయినదని శ్రీ సిన్హా అన్నారు. కమ్యూనిస్టుపార్టీనించి విడిపోయిన తరువాత సాధించినదేమిటని ఆలోచించుకోవలసిందిగా ఆయన మార్క్సిస్టులకు విజ్ఞప్తి చేశారు.

మార్క్సిస్టుపార్టీ కావాలంటే విడిగా ఒక పార్టీగా వుండవచ్చునని, అయితే జమీందార్లకు, పెట్టుబడిదారులకు, సాటి మానవుని దోచే దోపిడీదార్లకు వ్యతిరేకంగా సమష్టిగా సాగుతున్న పోరాటంలో వారుగూడా పాల్గొనాలని ఆయన కోరారు.

రాయచుర్గం పంచాయితీసమితిలో ఇటీవల జరిగిన రైతుబిడ్డల శిబిరంలో పాల్గొన్న స్త్రీలు. కూర్చున్నవారిలో కుడినుండి నాల్గవ వ్యక్తి వ్యవసాయ డెప్యూటీ డైరెక్టరు శ్రీ షణ్ముగం, ఎడమనుండి మూడవ వ్యక్తి సహాయ వ్యవసాయశాఖ అధికారి శ్రీ మతి టి. అన్నపూర్ణ.

చవకగా నాణ్యమైన మందుల ఉత్పత్తి ఆవశ్యకత: ఎ. పి. శర్మ

పాట్నా, డిసెంబరు 28: అవసరమైన మందులు నాణ్యమైనవిగాను, చవకగాను దేశంలో ఉత్పత్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉండేట్లు చూడటం ఆవసరమని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఎ. పి. శర్మ అన్నారు.

భారత ఫార్మస్యూటికల్ కాంగ్రెస్‌కు ప్రారంభోత్సవం చేస్తూ, వీటిని ఉత్పత్తిని పెంచి మారుమూల ప్రాంతాలలో పౌరధరలకు అవి లభ్యమయ్యేట్లు చూడాలని ప్రభుత్వం గట్టిగా ఆలోచిస్తోంది.

గ్రామీణ ప్రాంతాలలో వైద్య సౌకర్యం విస్తరణ ఆవశ్యకమేనే ఆధారపడి ఉంది అన్నా రాయన. వైద్యవృత్తి నవలంబించిన వారు ప్రజలను అనారోగ్యంనుంచి అప్పుడే కాపాడగలరు. వారి విషయంలో ప్రముఖ పాత్ర వహించగలరు అని శ్రీ శర్మ వివరించారు.

ఏటా మన దేశంలో రు. 360 కోట్లు విలువగల మందులు తయారవుతున్నాయి. వచ్చే అయిదేండ్లలో వీటి విలువ రు. 700 కోట్లకు పెరగాలి. ఇప్పుడు ప్రాథమిక అవుషధాల ఉత్పత్తి విలువ రు. 50 కోట్లుగా వుంది. ఇవికాక మరికొన్నింటిని రు. 30 కోట్ల మేరకు దిగుమతి చేసుకుంటున్నాం వీలయినంతవరకు వీటిని దేశంలోనే ఉత్పత్తి చేసి దిగుమతులు తగ్గించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి అని ఆయన చెప్పారు.

హైదరాబాదు, పూనే, ఋషికేశ్‌లలో ప్రభుత్వం స్వయంగా ప్రాథమిక షధాల ఉత్పత్తి కర్మాగారాలు నెలకొల్పి ఇందుకు కృషి చేస్తూనే ఉందని ఆయన అన్నారు.

లంకాసాగర్ ప్రాజెక్టు విస్తరణ

సత్తుపల్లి, డిసెంబరు 28: ఖమ్మం జిల్లా సత్తుపల్లి తాలూకాలోని అడవి మల్లెల గ్రామములో కట్టబోతున్న 69 లక్షల రూపాయలు ఖర్చుతో లంకాసాగర్ ప్రాజెక్టు నిర్మించి 5100 ఎకరములకు సాగు నీటిని సరఫరా చేయటం జరిగినది. సవరించిన అంచనాల ప్రకారం 82 లక్షలతో పూర్తి కావలసిన యీ ప్రాజెక్టు నిధుల కొరతవలన ఆగినా ప్రస్తుతం ఆరు సూత్రముల ఆర్థిక సహాయముతో 13 లక్షలు ఖర్చుచేసి ప్రాజెక్టు విస్తరణ కార్యక్రమమును పూర్తి చేశారు. ఇందు ముఖ్యముగా సిమెంటు కాంక్రీటుతోను 4 అడుగుల ఫ్రీబింగు షట్టర్లతోను 12 అడుగుల నీటి మట్టమును 16 అడుగులకు పెంచుట ద్వారా లోగడ 437 మిలియను ఘనపుటడుగుల నీరు నిల్వవుండు శక్తిని 665 మి. ఘనపు టడుగులు నిల్వ వుండునట్లు చేసినదానితో 5100 ఎకరముల పాత సాగునకు స్థిరత్వము కల్పించుటయేగాక, కుడి కాల్వ పొడిగించుట ద్వారా తెలిగారం గ్రామంలో 1000 ఎకరములకు ముత్తగూడెం గ్రామములో 500 ఎకరములకు, అదనపు సాగునకు నీరు సరఫరా చేయుటకు ఏర్పాటు జరిగినది. ఈ కష్టతరమైన నిర్మాణపు పనిని కంట్రాక్టరు తీసుకుండా డిపార్టుమెంటు వారే వర్షాలను లెక్క చేయకుండా అనేక ఇబ్బందుల నెదుర్కొని నాలుగు నెలలో ముఖ్యమైన పనులు పూర్తిచేసి 288 మి. ఘ. అ. అదనపు నీటిని నిల్వ చేయగలిగారు. వరంగల్ సర్కిల్ ఎస్. ఇ. శ్రీ యం. శివరామయ్య ప్రోత్సాహముతో శ్రీ జీవన్‌సింగ్ (ఇ. ఇ.) పర్యవేక్షణతో శ్రీ యం. వి. యల్. నరసింహారావు వారి సిబ్బంది నిర్విరామ కృషి గావించి అనతి కాలములో పూర్తి చేయుట ద్వారా, యీ ప్రాజెక్టును దర్శించిన ముఖ్యమంత్రి మెప్పును పొందగలిగారు.

వికారాబాద్ తాలూకా యువజన సంక్షేమ సంఘం ఏర్పాటు

వికారాబాద్, డిసెంబరు 28 : యువజనులలో లీడర్షిప్, అభివృద్ధి కార్యకలాపాలు పెంపొందించడానికి, తాలూకా లోని గ్రామీణ యువజనుల సమీక్ష సమావేశం, సమైక్యత వృద్ధికి తాలూకా స్థాయిలో వికారాబాద్ యువజన సంక్షేమ సంఘం ఏర్పాటయినది.

అధ్యక్షులు శ్రీ కె. అనిల్ కుమార్, కార్యదర్శులు : శ్రీ సుదర్శన్ సింగ్, శ్రీ నాగభూషణం. సభ్యులు : శ్రీయుతులు కె. సంగారెడ్డి, నరసింహా రెడ్డి, తిమ్మారెడ్డి, ఎస్. విశ్వనాథన్, జి. చంద్రశేఖర్, రామారావు జోషి, కృష్ణ.

బి. డి. ఒ. శ్రీ లక్ష్మీనారాయణ, సర్దార్ పటేల్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ సిద్దప్ప హొన్నర్గి, ప్రధాన సంఘ దారులుగా వుంటారు.

పంచాయితీసమితి కార్యాలయంలో గ్రామీణ యువజనుల గురించి ఒక సమావేశం జరిగింది. డి. వై. ఎస్. పి. శ్రీ ఎం. మన్మథ మాట్లాడుతూ, జాతీయ సమైక్యత, సౌభాగ్య సాధనలో యువజనుల ప్రాముఖ్యం గురించి వొక్కి చెప్పారు. గ్రామాలలో నిఘా సంఘాలు నిర్వహించి శాంతి పరిరక్షణ గావించాలని సూచించారు.

కన్వీనరు శ్రీ కె. అనిల్‌కుమార్ స్వాగతమిచ్చారు. బి. డి. ఒ. శ్రీ లక్ష్మీ నారాయణ సింగ్ యువకులు ముందుకు వచ్చి సమాజ సేవా కార్యకలాపాలలో పాల్గొనాలని కోరారు. సర్పంచ్ శ్రీ విశ్వనాథం ఎరుపులు, క్రిమి సంహారక మందుల సక్రమ వాడకం జరగాలన్నారు. శ్రీ సిద్దప్ప హొన్నర్గి, యువజనులు స్వయంఉపాధికల్పన పథకాలు చేపట్టాలన్నారు. శ్రీయుతులు నరసింహారావు, నాగభూషణం, ఇంద్రసేనా, నరసింహారెడ్డి, తిమ్మారెడ్డి, ఎస్. విశ్వనాథం, చంద్రశేఖర్, రామారావు జోషి ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ సుదర్శన్‌సింగ్ వందన సమర్పించారు.

గ్రామాల్లో స్వయం సమృద్ధి సాధనకు సంఘం ఏర్పాటు

పానీ, డిసెంబరు 28: ఆచార్య వినోబా భావె బోధించిన గ్రామాల స్వయంసమృద్ధి సిద్ధాంతాన్ని అమలుపరచడానికిగాను భూదాన రజత జయంతి సమ్మేళనంలో పాల్గొంటున్న కార్యకర్తలు ఒకే కేంద్ర గ్రామ స్వరాజ్య సంఘాన్ని ఏర్పాటు చేశారు.

సమ్మేళనం కార్యదర్శులలో ఒకరైన శ్రీ నరేంద్ర దుబే పత్రికల వారితో మాట్లాడుతూ, శ్రీ దిన్‌దయాల్‌గుప్త (పూర్వపు బొంబాయి రాష్ట్రం మంత్రి) అధ్యక్షతన 11 మంది సభ్యులతో ఈ సంఘం ఏర్పాటు చేయబడినదని, ఈ సంఘం పానాల్‌కు ఏడు కిలోమీటర్లదూరంలోని గుర్‌గాంలో ప్రప్రథమంగా గ్రామస్వరాజ సిద్ధాంతాన్ని ప్రయోగాత్మకంగా అమలుపరచాలని నిర్ణయించిందని ఆయన చెప్పారు.

మొదట ఆ గ్రామవాసుల అవసరాలకు సరిపడ ఖర్చులను ఉత్పత్తి చేయడంపై ఈ సంఘం దృష్టిని కేంద్రీకరిస్తుందని, ఆ తరువాత ఆ గ్రామస్థులకు కావలసిన ఇతర వస్తువుల ఉత్పత్తి గురించి ఆలోచించగలదని ఆయన తెలిపారు.